


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY


సంపుటి : 12 సంచిక : 78 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 బుధవారం 28 మే 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




## ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం

1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచీ పాక్‌ది ఉగ్రబాటే పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ

2 లో







## ఘనంగా పద్మ పురస్కారాలు

### అవార్డులు అందుకున్న శోభన, మందకృష్ణ

**న్యూఢిల్లీ,మే27(సమయజ్యోతి):**

దిల్లీలో 'పద్మ' పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సినీనటి శోభన పద్మభూషణ్ అందుకోగా.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే, ఏపీ నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డును కన్నడ నటుడు అనంత్ నాగ్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషీ సహా పలువురు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే.

## 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు

### ప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,మే27(సమయజ్యోతి):**

రాజీవ్ యువవికాసంపై తెలంగాణ డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు– భట్టి విక్రమార్క వెల్లడించారు. జూన్ 15 తర్వాత రాజీవ్ యువ వికాసం యూనిట్ల గ్రౌండింగ్ ఉంటుందని, అక్టోబర్ 2 నాటికి 5లక్షల మందికి దశలవారీగా లబ్ధి చేకూరేలా ప్రణాళిక వేసినట్లు– తెలిపారు. తొలి విడతలో రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు– మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు– తెలిపారు.



## సింగరేణి జాగృతి ఆవిర్భావం

### కోఆర్డినేటర్లను నియమించిన కవిత

**హైదరాబాద్,మే27(సమయజ్యోతి):**



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. మంగళవారం తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీ–బీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు– పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్దరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.



### జూన్ 3 నుంచి 20 వరకు మూడోదశ

## రెవెన్యూ సదస్సులు



### భూభారతి పేద రైతులకు చుట్టం ప్రజల్లో

### విస్తృతంగా అవగాహన కల్పించాలి ఇందిరమ్మ

### ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి

### అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

### ధాన్యం కొనుగోళ్లలో దుష్ప్రచారాలను

### ఎండగట్టాలి మంత్రులు, అధికారులతో

### సిఎం రేవంత్ వీడియో కాన్ఫరున్స్

**హైదరాబాద్,మే27 (సమయజ్యోతి):**

భూభారతి పేద రైతులకు చుట్టమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమిక్షకు మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు హాజరయ్యారు. ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై ఈ సమీక్షలో చర్చించారు.

ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని సిఎం అన్నారు. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని తెలిపారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. మిగతా 2లో

# జూన్ 3 నుంచి 20 వరకు మూడోదశ రెవెన్యూ సదస్సులు

మొదటి పేజీ తరువాయి

29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు.ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందిస్తున్నానన్నారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు- చెల్లించాం.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి.. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి.. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి.. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోండి.. భూభారతి పేద రైతులకు చుట్టం.. భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి.. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం.. క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది.. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ- వేయాలి.. మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి.. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి.. ఇటు-క తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటు-కు రుణాలు అందించండి..29, 30 తేదీల్లో జిల్లాల.. ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి.. జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి.. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు.

# ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం

మొదటి పేజీ తరువాయి

**గాంధీనగర్,మే27 (సమయజ్యోతి):**

భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# జూన్ 2న కవిత కొత్త పార్టీ

## షర్మిల లాగేపాదయాత్రకు సన్నాహాలు-కెసిఆర్ డైరెక్షన్‌లోనే కవిత కొత్త పార్టీ

### బిజెపి ఎంపి రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

**మెదక్,మే27(సమయజ్యోతి):**

తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత పాదయాత్ర చేస్తారని, అలాగే జూన్ 2న కొత్త పార్టీ ప్రకటన చేస్తారని మెదక్ ఎంపి రఘునందన్ రావు తెలిపారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ రాబోతుందని, పార్టీ పెట్టి షర్మిల తరహాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనుందని అన్నారు. తుఫ్రాన్ లో రఘునందన్ రావు పర్యటించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ లో జరుగుతున్న పరిణామాలపై జోస్యం చెప్పారు. మాజీ సిఎం కెసిఆరే కవితతో పార్టీ పెట్టిస్తున్నారని అన్నారు. తండ్రి, కుమార్తె మధ్య మధ్యవర్తులెందుకని ప్రశ్నించారు. కవిత గెలిచినప్పుడు కెసిఆర్ దేవుడయ్యారని, ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారని విమర్శించారు. దెయ్యాల మధ్య పదేళ్ల రాజకీయం ఎందుకని రఘునందన్ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనమైంది. ఈ లేఖపై ఇప్పటికే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ నేతలు తమదైన శైలిలో వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అలాంటి వేళ మెదక్ ఎంపీ , బీజేపీ నేత రఘునందన్ రావు మరోసారి స్పందించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తండ్రి, కుమార్తెల మధ్య మధ్యవర్తులెందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు. జూన్ 2వ తేదీన కవిత కొత్త పార్టీ రాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం తెలంగాణలో కవిత



పాదయాత్ర చేస్తారని ప్రకటించారు. కవిత గెలిచినప్పుడు కేసీఆర్ దేవుడయ్యారని.. మరి ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారంటూ ఎంపీ రఘునందన్ సందేహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ వరంగల్‌లో నిర్వహించారు. ఈ సభకు పార్టీ నేతలతోపాటు- కార్యకర్తలంతా భారీగా తరలి వచ్చారు. అనంతరం ఈ సభలో తన తండ్రి కేసీఆర్ ప్రసంగంతోపాటు- కొన్ని అంశాలతో కూడిన లేఖను ఆయనకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాశారు. అయితే ఈ లేఖ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ లేఖను లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ తర్వాత కేసీఆర్‌తో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ వరుసగా సమావేశమవుతున్నారు. మరోవైపు.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ రిజర్వాయర్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఎదుట హాజరుకావాలంటూ కేసీఆర్‌తోపాటు- హరీష్ రావు, ఈటల రాజందర్‌లకు నోటీసులు జారీ అయ్యాయి. జూన్ 5వ తేదీన కమిషన్ ఎదుట హాజరు కావాలంటూ బీఆర్ఎస్ చీఫ్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ టాపిక్ డైవర్షన్ కోసమే ఈ లెటర్ పాలిటిక్స్ అనే ఓ చర్చ సైతం రాష్ట్రంలో కొనసాగుతోంది.

# సింగరేణి జాగృతి ఆవిర్భావం

## కోఆర్డినేటర్లను నియమించిన కవిత

**హైదరాబాద్,మే27(సమయజ్యోతి):**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. మంగళవారం తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీ-బీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు- పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్దరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.

# రాజీవ్ యువ వికాస్ లబ్దిదారులకు శుభవార్త

## జూన్ 2న మంజూరు

## పత్రాలు అందిస్తాం: సీతక్క

**హైదరాబాద్,మే27(సమయజ్యోతి):**

తెలంగాణలోని నిరుద్యోగులకు మంత్రి సీతక్క శుభవార్త తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసింది. నాయక్ పోడులు అంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ కు తెలియకపోవడం బాధాకరం అన్నారు. అధికారిగా ఉన్నప్పుడు వాళ్లు అన్ని తెలుసుకోవాలని సూచించారు. ఏ కులం, ఏ రిజర్వేషన్ వస్తదో తెలియకపోవడం వారి తప్పు.. రాజ్యంగాన్ని చదవాలని తెలిపింది. ఏ కులం వారికి ఏయే రిజర్వేషన్లు, ఏం హక్కులు ఉన్నాయే తెలుసుకోని వాటిని అమలు చేయాలని చెప్పుకొచ్చింది. ఇలాంటి సమస్య ఎక్కడెక్కడా ఉందో నా దృష్టికి తీసుకురండీ.. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా సర్టిఫికెట్ల సమస్య పరిష్కరించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లకు లెటర్లు పంపిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. అయితే, నాయక్ పోడ్ వారికి ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా చూస్తామని మంత్రి సీతక్క అన్నారు. ముఖ్యంగా పేదల పక్షాన ఈ ప్రభుత్వం నిలపడుతుంది.. పోడు భూముల సమస్యను ప్రభుత్వంతో మాట్లాడి.. నెరవేరే విధంగా చూస్తాను అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రత్యేకంగా కొన్ని ఇళ్లు నాయక్ పోడ్లకు అందించేలా మంత్రితో మాట్లాడతాను అని పేర్కొన్నారు. అలాగే, జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి కుల ధ్రువీకరణ పత్రం వచ్చే విధంగా చూస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఇక, ఆదివాసీల త్యాగాలు ఎక్కువ.. ఫలాలు తక్కువ అని మంత్రి సీతక్క తెలిపింది. గిరిజన ప్రాంతాలలో నీరు ఉన్నా.. కానీ, ఆదివాసీలకు ప్రయోజనం లేదు అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదివాసీల ఉన్నారు.. ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు లేక నిధులు ఏర్పాటు- చేయలేక పోతున్నారు.. జాతి, కులగణన లేనప్పుడు ప్రత్యేక నిధులు కేటాయించడం సాధ్యం కాదని వెల్లడించింది. ఆందరి కులాల దేవుళ్లను గౌరవిద్దాం.. అంతిమంగా మన జాతికి ఉన్న సాంస్కృతిక కార్యక్రమాలను కాపాడుకుందాం.. జాతి గుర్తింపు ఉండాలంటే వేషధారణ ముఖ్యం అని సూచించింది. ములుగు లాంటి ప్రాంతాలలో కాకతీయుల కాలంలో భాష మారింది అని సీతక్క చెప్పారు.




**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on X @SCRailwayindia

ద.మం. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

**టెండర్ నోటీసు నం 41 నుండి 46 DRM_W_HYB_25 తేదీ. 23/05/2025**

PUB/0607

భారత అధ్యక్షుడు, డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే తరపున, సికింద్రాబాద్ 16/06/2025 యొక్క 15.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఈ క్రింది పనుల కోసం ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తుంది.

Sl. నం.: 1. టెండర్ నం.: 41_DRM_W_HYB_25. పని పేరు: సెకండరాబాద్ - ధోన్ విభాగం: కౌకుంట్లా బ్యాలస్ట్ డిపో: కౌకుంట్లా బ్యాలస్ట్ డిపో (డిపో సేకరణ) వద్ద రైల్వే యొక్క స్పెసిఫికేషన్లకు 50 మిమీ గేజ్ హార్డ్ మరియు మన్నికైన మెషిన్ పిండిచేసిన రాతి బ్యాలస్ట్ యొక్క సరఫరా మరియు పేర్చడం మరియు రైల్వే హాపర్స్ / ట్రాఫిక్ బ్యాలస్ట్ వ్యాగన్ల ద్వారా లోడ్ చేయడం. సుమారు విలువ: 15,14,49,000 EMD: 9,07,300

Sl. నం.: 2. టెండర్ నం.: 42_DRM_W_HYB_25. పని పేరు: హైదరాబాద్ డివిజన్: ధరించిన CMS క్రాసింగ్, ధోరణి నాలుక పట్టాలు/ పాయింట్ల స్టాక్ పట్టాలు మరియు క్రాసింగ్‌లు మరియు RDSO ఆమోదించిన H-3C క్లాస్ వెల్డింగ్ ఎలక్ట్రోడ్లు/ రోబోటిక్ వెల్డింగ్-రిగ్‌తో స్లీపర్‌ల యొక్క MCI ఇన్సర్ట్‌లు. సుమారు విలువ: 98,23,462 EMD: 1,96,500

Sl. నం.: 3. టెండర్ నం.: 43_DRM_W_HYB_25. పని పేరు: సెకండరాబాద్-ధోన్ విభాగం: బిసిఎం సమయంలో సహాయక పనుల అమలు సికింద్రాబాద్ మరియు ధోన్ స్టేషన్ల మధ్య వివిధ ప్రదేశాలలో పనిచేస్తుంది. సుమారు విలువ: 1,31,16,272 EMD: 2,15,600

Sl. నం.: 4. టెండర్ నం.: 44_DRM_W_HYB_25. పని పేరు: SC-MUE విభాగం : సెస్ మరమ్మత్తు మరియు బొటనవేలు బ్యాంకుల కోసం అడెన్/ నిజామాబాద్ మరియు అడెన్/ మెడ్‌చాల్ సబ్ డివిజన్ల క్రింద టిఎఫ్‌టిఆర్ ఎర్త్ పని. సుమారు విలువ: 14,53,09,865 EMD: 8,76,600

Sl. నం.: 5. టెండర్ నం.: 45_DRM_W_HYB_25. పని పేరు: SC-DHNE విభాగం: (డెన్/లైన్స్/హైబ్): వివిధ స్టేషన్లలో 40.60 కిమీ సరిహద్దు పొడవు కోసం 130 కిలోమీటర్ల వేగంతో మరియు అంతకంటే ఎక్కువ వేగంతో ట్రాక్ వెంట సరిహద్దు గోడను అందించడం. సుమారు విలువ: 44,59,48,194 EMD: 23,79,800

Sl. నం.: 5. టెండర్ నం.: 45_DRM_W_HYB_25. పని పేరు: అధికారులలో ఉన్న పచ్చిక బయళ్ళు/తోట యొక్క వార్షిక నిర్వహణ బంగ్లాస్ నం. 102 to 152, 99/1, 302,92,22,1003, 410, 411, 1001, 1002, 531, 1018 to 1020, 413,1014,309,1009 మరియు 91 etc మరియు LANCER కాలనీ వద్ద SLGD, B.No.606/1 వద్ద రోడ్ సైడ్ ఏరియా వెంట బహిరంగ ప్రదేశాలు, B.NO.607 నుండి GOC ప్రాంతంలో 614 వరకు, B.No.615 నుండి 622, 625/2 మరియు 626/1 02 సంవత్సరాల కాలానికి రైల్ నీలయం కాలనీ వద్ద. సుమారు విలువ: 1,47,74,577 EMD: 2,23,900

సీనియర్ డెన్/కో - ఆర్డ్/హైదరాబాద్

A0752

మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్ లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించండి

# తడిసిన ధాన్యం కొనుగోలుకు మంత్రి ఆదేశం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ



అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో రైతులకు తెలిపారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టర్ ను ఆదేశించారని, ఈ క్రమంలోనే రైస్ మిల్లర్లతో మాట్లాడి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయిస్తామని అన్నారు.

# మాజీ కౌన్సిలర్ బుర్రన్నను పరామర్శించిన

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాయికంటి రాందాస్ మాదిగ.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్.

మహబూబ్ నగర్ పట్టణ మాజీ కౌన్సిలర్ దళిత సంఘాల నాయకుడు బుర్రన్న కు గుండెపోటు రావడంతో సుశ్రుత ప్రజా వైద్యశాలలో అడ్మిట్ చేసి చికిత్స చేయించారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆర్.ఆర్. రాష్ట్ర అధ్యక్షుడు రాయికంటి రాందాస్ మాదిగ, బెక్కం జనార్ధన్ సీనియర్ న్యాయవాది, రామ్మోహన్ ఆస్పత్రికి వెళ్లి బుర్రన్న ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మీకు మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# ప్రోటోకాల్ తప్పదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాల్సిందే

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ప్రోటోకాల్ పాటించాలి.. ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటాన్ని పెట్టాల్సిందేనని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఎల్లా బాల్రెడ్డి, విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. మేము శాంతియుతంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ తల్లి చిత్రపటాలని తీసుకొని వెళుతుంటే,టిఆర్ఎస్ నాయకులు జిందం చక్రపాణి కారుతో మమ్మల్ని కొట్టి, చంపే ప్రయత్నం చేస్తేనే వారిపై పోలీసులు లాఠీ చార్జీ చేశారు. మాపై కూడా పోలీసులు లాఠీ ఛార్జీ చేయగా తంగళ్ళపల్లికి చెందిన ఇద్దరు కార్యకర్తలకు గాయాలైనాయని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ తలారి రాణి నర్సింలు, వైస్ చైర్మన్ రాం రెడ్డి, జిల్లా నేత కొండం రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, శ్రీనివాస్ గౌడ్, భాను, ప్రశాంత్, నరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు బీఎస్పీ పార్టీ వినతి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు అందుగుల పేటలో తీసుకొని నిర్మాణాలు మాత్రం మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో చేసుకుంటున్నారని, ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్ కి వినతిపత్రం అందజేసిన బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల్ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నిర్మాణాలు మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతుండగా అనుమతులు అందుగుల పేట గ్రామపంచాయతీలో తీసుకుంటున్నారని తెలిపారు. అదే కాకుండా వేరే సర్వే నెంబర్లలో భూమి ఉన్నప్పటికీ కొంత మంది ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టారనీ అన్నారు. ఈ విషయంపై అధికారుల స్పందన కరువైందని తెలిపారు. ఈ విషయాలపై విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్ కు వినతిపత్రం అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, మండల అధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని దళారుల మాటలు నమ్మి ఎవరికీ రూపాయి ఇవ్వవద్దని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. నియోజవర్గంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం రెండో విడత క్రింద వేములవాడ రూరల్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు 333 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు విప్, కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని ఉద్దేశంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అదనంగా ఇవ్వాలని కోరానని దీంతో ఆయన వెంటనే స్పందించి 1750 మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం త్వరితగతిన ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, రూ.20 వేల కోట్ల రైతు రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని వివరించారు.లిప్రభుత్వం అందించే సహాయానికి ఎవరి పైరవీ అవసరం లేదులిప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని కలెక్టర్ సూచించారు. మండలంలో 333 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని



వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష, గోడలు నిర్మిస్తే లక్ష, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.లినిర్మాణాలకు ఇసుక ఉచితంలిఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసంసంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. పేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రుణం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజ్యం, ఎంపీడీఓ, తహసిల్దార్, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం సిపిఎం

సమయజ్యోతి న్యూస్ అచ్చంపేట

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వాటిని వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి ఎర్రజెండా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ పిలుపునిచ్చారు.అచ్చంపేట పట్టణంలో రాజకీయ శిక్షణ తరగతులు అచ్చంపేట ఉప్పునుంతల పదర అమ్రాబాద్ ముఖ్య కార్యకర్తలకు నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి బి రాములు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్ మాట్లాడుతూ ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని దానికి వ్యతిరేకంగా ప్రజలు తిప్పి కొట్టాలని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో నూతన వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని వారు అన్నారు. లేబర్ చట్టాలను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని కార్మికులు వాటిని తిప్పికొట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రతి ఏటా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులని మోసం చేశారని వారు గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే హమాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లమల్ల ప్రాంతంలో పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువతీ యువకులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నల్లమల్ల ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాలను మరియు డిగ్రీ మహిళా కళాశాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంద్రమ్మ గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ఆ గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇల్లు మంజూరు చేస్తున్నారని వారు గుర్తు చేశారు అసలైన ఇందిరమ్మ అభ్యర్థి కి మంజూరు చేయడం లేదని ఆరోపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఈ హామీ సరిగా అమలు కావడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేటికీ పూర్తిస్థాయిలో




రుణమాఫీ కాలేదని రైతు భరోసా పథకం ఎకరానికి 15000 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క విడత కూడా అమలు కాలేదని వారు అన్నారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా పేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేలకు 2500 భృతి ఇస్తామని చెప్పి నీటికి ఇవ్వలేదని విమర్శించారు.ఆత్మీయ భరోసా ధార భూమి లేని పేదలకు 12,000 రూపాయలు ఇస్తామని చెప్పి దాని మూసే ఎత్తడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి వి సైదులు, ఉప్పునుంతల మండల కార్యదర్శి నాగరాజు, పదర మండల కార్యదర్శి సయ్యద్, ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు జి పర్వతాలు, ఎస్ వెంకటయ్య అయిద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు నిర్మల, సైదమ్మ, రజిత,పెంటమ్మ జంగమ్మ,గోదాం కార్యదర్శి రేణయ్య, వెంకటయ్య గోపాల్, బక్కయ్య సీనియర్ నాయకులు బి రాములు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ మనుమయ ఐక్య సంఘం కార్యవర్గం ఏర్పాటు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

విశ్వబ్రాహ్మణ మనుమయ ఐక్య సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా రుద్రోజు రమేష్, అధ్యక్షులుగా విశ్వనాథుల బాలస్వామి, ఉపాధ్యక్షులుగా మారెపు అశోక్, ప్రధాన కార్యదర్శిగా కొడిమ్యాల స్వామి, సహాయ కార్యదర్శిగా దుంపటి నాగరాజు, కోశాధికారిగా కొత్తపల్లి నారాయణ చారి, సలహాదారుగా ఎస్.నర్సింహ చారి, గౌరవ సలహాదారుగా దుంపటి నర్సింహా చారి ఎన్నికయ్యారు.



# ఇదేనా మీ ప్రజా పాలన

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడికి ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులను అడ్డుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీ ఛార్జి చేయడాన్ని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల గోపాల్ రావు ఖండించారు. కాంగ్రెస్ కు పాలన చేతగాక ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికి ఏదో ఒక గొడవ సృష్టిస్తున్నదని అన్నారు. గతంలో మీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కెసిఆర్ ఫోటో పెట్టుకున్నారా.. ఇప్పుడు బిజెపి ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీస్ లలో రేవంత్ రెడ్డి ఫోటో ఉందా.. మీ కాంగ్రెస్ ఎంపీ క్వార్టర్స్ లో పీఎం మోదీ ఫోటో ఉందా.. సమాధానం చెప్పాలన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ కు జర్నలిస్టుల సంతాపంగా జర్నలిస్టుల కొవ్వొత్తుల ర్యాలీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

మందమర్రి పట్టణ నివాసి సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ ఉద్యమ నేత ఎండి మునీర్ మృతికి సంతాపంగా మందమర్రిలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో సంతాప ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ ర్యాలీలో పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులు, నాయకులు మాట్లాడుతూ మందమర్రి, బెల్లంపల్లి, మంచిర్యాల ప్రాంతాల్లో సింగరేణి కార్మికుల జీవితాలు వారు అనుభవిస్తున్న కష్టాలను లోతుగా పరిశీలించి 'బండ కింది బతుకులు' అనే శీర్షికతో పలు పత్రికల్లో వ్యాసాలు రాసి సింగరేణి కార్మికుల దృష్టిలో ఎండీ మునీర్ భాయ్ వెలుగు వెలిశాడని అన్నారు. అంతేకాకుండా యువత విప్లవ సంఘాల వైపు మొగ్గు చూపుతున్న సమయంలో వారి భవిష్యత్తు కోసం తీసుకోవాల్సిన చర్యలను యజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లడంలో విజయం సాధించాడని అన్నారు. విప్లవ సంఘాల నాయకులను ఇంటర్వ్యూలు తీసుకున్నందుకు ఆయనపై పోలీసులు కేసులు నమోదు చేసిన సందర్భాలూ ఉన్నాయని అన్నారు. గడ్డం వెంకటస్వామి కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో కార్మికుల సమస్యలను అనేక సార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ పార్టీ నాయకులు కార్యకర్తలు కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# కోట ఆత్మహత్యల రహస్యం ఛేదించేదెవరు?

విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్ వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్‌కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. ఇటీవలే కోట ఆత్మహత్యలపై సుప్రీం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కోటలోనే ఎందుకు ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది భేతాళ కథల్లా మారింది. ఇప్పటి వరకు అక్కడ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో గుర్తించడం లేదు. గతంలో ఐఐటిల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. తరవాత మన తెలుగు రాష్ట్రాల్లో నారాయణ, చైతన్య కాలేజీల్లో చదువుకునే వారిలో ఆత్మహత్యలు కనిపించేవి. ఇప్పటికీ ఈ రెండు కాలేజీల్లో ఐఐట కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అడపాదడపా ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు కావమెలా ఉన్నా అసలు ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులతో తల్లిదండ్రులు గుండెశోకంతో తల్లడిల్లుతున్నారు.దేశంలో రాజస్థాన్ కోటా నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రచారంలో ఉంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉంది. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విదార్థిని సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషాన్ నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటాకు వచ్చారని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కూడలి వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు.ఆ క్రమంలో బుర్హాన్ తన ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి, కోటాలో తనకు తెలిసిన ఒక అమ్మాయికి సమాచారం ఇచ్చి, జీషాన్ దగ్గరకు వెళ్ళమని అడిగినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ పరిచయస్థురాలైన అమ్మాయి ఆమె ఇంటికి చేరుకునేసరికి, గది గేటు లోపలి నుంచి మూసి ఉంది. ఆ తరువాత, సమీప ప్రాంతాల వారికి విషయం తెలిపి గది డోర్ కట్టర్‌తో కత్తిరించగా, విద్యార్థిని లోపల ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న గదిలో ఉరిని నిరోధించే ఫ్యాన్స్ లేవని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే కోటాలో ఫ్యాన్ సూసైడ్ మరణాలను నిరోధించేందుకు ఆ ప్రాంతాల్లోని హాస్టళ్లు సహా విద్యార్థులకు అద్దెకు ఇచ్చే గదుల్లో స్ప్రింగ్‌తో వేలాడే ఫ్యాన్లను అమర్చాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించకపోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు గతంలో నీట్ కోచింగ్ సమయంలో తక్కువ మార్కులు వచ్చిన వారిపై కూడా ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకున్న కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఈ దిశగా పోలీసులు కూడా పెద్దగా దర్యాప్తు చేపట్టడం లేదు. సుప్రీం ఆదేశాలతో కదులుతారా లేదా అన్నది కూడా అనుమానమే. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణా లకు పాల్పడుతున్నారు. కోటలోనే కాదు ఇంటర్, టెన్త్ ఫలితాలు తమకు అనుకూలంగా రాకున్నా విద్యార్థులు ఆత్మహత్యలకు తెగిస్తున్నారు. పరీక్షలో ఫెయిల్ కావడాన్ని తట్టుకోలేక పోతున్నారు. ఇకపోతే ఎపిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పోటీ ప్రపంచంలో విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే టీచర్లు , అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసన మౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్య! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పోటీలు పడే విద్యను దూరం చేయాలి. మంచి వాతావరణంలో పాఠాలు నేర్పే ప్రయత్నాలు మొదలవ్వాలి. అప్పుడే విద్యారంగం బాగు పడుతుంది. అలాగే ఆత్మహత్యల నిరోధం తగ్గుతుంది. వారిలో ఆత్మస్థయిర్యం పెంచేలా బోధనలు సాగాలి. ర్యాంకులు రాకుంటే జీవితం లేదన్న భావన నుంచి బయటపడేయాలి.

# తెలుగు సాహిత్య సరోవరం సురవరం ప్రతాప్ రెడ్డి



జాగీరు దారుల దోపిడీ భూస్వాముల ఆది పత్యము హింస దుర్భర దారిద్రం క్రూరమైన శిక్షలు బానిసత్వం నిర్బంధ వసూళ్లు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు సంకెళ్లు ఇవే ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు ఆనవాళ్లు అలాంటి పరిస్థితి లో నిద్రాణమైన తెలుగు జాతి ని తట్టి లేపేందుకు ఉవ్వెత్తున ఎగసిన కలం కెరటం సురవరం గోల్కొండ పత్రిక స్థాపించి జన జాగృతి చేసిన వ్యక్తి తెలుగు జాతికి వరం సురవరం ప్రతాప్ రెడ్డి ఖద్దరు ధోవతి మోకాళ్ల వరకు అంగీ తెల్లని తల పాగా మెడ మీది నుండి వేలాడే ఉత్తరీయం తో పద హారణాల తెలుగు ధనాన్ని నింపుకుని కనిపించే గంబీర మూర్తి తెలుగు సారస్వత క్షేత్రం లో పసిడి పంటలు పండించిన అక్షర కృషీవలుడు సురవరం మనకాలపు మల్లి నాథుడు వీరు తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి కృషి చేసిన మహా నీయుడు చరిత్ర వున్నంత కాలం వీరి పేరు మార్ మోగుతుంది తెలంగాణ వైతాళికుడు ప్రతిభా శాలి మేధావి తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి వీరు మే 28, 1896 జన్మించారు పత్రికా సంపాదకుడుగా, పరిశోధకుడుగా, పండితుడుగా, రచయితగా, ప్రేరకుడుగా, క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి. స్థానిక చరిత్రల గురించి, స్థానిక ప్రజల కడగండ్ల గురించి అతను పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ప్రత్యక్ష సాక్ష్యం. తెలంగాణలో కవులే లేరనే నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన "గోల్కొండ కవుల సంచిక" గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథరూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి ఒక అధ్యాయం. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో నిష్ణాతులు. గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి సంపాదకుడిగా, పత్రికా రచయితగా ప్రసిద్ధి చెందాడు. ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హిందువుల పండుగలు, నైజాం నిరంకుశ పాలనలో, తెలుగు వారి అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషిచేశాడు .జీవిత చివరి దశలో రాజకీయాలలో కూడా ప్రవేశించి వనపర్తి శాసనసభ నియోజకవర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడు. తెలుగుజాతికి ఇతను చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం కూడా స్థానం పొందింది. 1955లోనే ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచనకు గాను "కేంద్ర సాహిత్య అకాడమి" అవార్డు లభించింది.సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28 న మహబూబ్ నగర్ జిల్లాలోని ఇటిక్యాలపాడులో రంగమ్మ, నారాయణరెడ్డి దంపతులకు జన్మించాడు. ప్రతాపరెడ్డి తండ్రి చిన్నతనం లోనే మరణించారు. అతను చిన్నాన్న రామకృష్ణారెడ్డి వద్ద పెరిగి ఎబియం మిషనరీ పాఠశాలలో ప్రాథమిక విద్యను హైదరాబాద్ నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్, మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో బి.ఎ. చదివాడు. 1916లో మరదలు పద్మావతిని వివాహం చేసుకున్నాడు. సంతానం పదిమందికాగా, ఇద్దరు కుమారులు విగతజీవులు. నలుగురు కుమారులు, నలుగురుపుత్రికల సంతానం. సురవరం ప్రతాపరెడ్డి తన చదువు పూర్తికాగానే హైదరాబాద్ కొత్వాల్‌గా వున్న రాజబహదూర్ వేంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలోని రెడ్డి హాస్టల్‌కు అతను కోరికపై వచ్చాడు. ఇక్కడ అతను పనిచేసిన దశాబ్ది కాలంలో రెడ్డి హాస్టల్ నిర్వహణను ఒక విద్యాలయంగా తీర్చిదిద్దాడు. నాటి నైవాసిక విద్యార్థులలో దేశభక్తి బీజాలను నాటారు. 1924 ప్రాంతంలో ఈ హాస్టల్ వదాన్యుల సహకారంతో స్థాపించబడింది. ఆ విధంగా హైదరాబాద్‌లో రెడ్డి సాంఘిక సేవా జీవితం పునాదులు వేసింది. మద్రాస్ కళాశాలలో చదువుతున్నప్పుడే నాటి జాతీయ ఉద్యమ ప్రభావం అతనుపై పడింది. నిజాం రాష్ట్రాంధ్ర దుస్థితి రూపురేఖలను మార్చాలన్న తపన ఆనాటి నుండే సురవరం మనస్సులో నాటుకొని పోయింది. హాస్టల్ కార్యదర్శిగా వచ్చాక, వేయి గ్రంథాలున్న హాస్టల్ లైబ్రరీని 11వేల గ్రంథాల వరకు పెంచి, విద్యార్థులలో భాషాభివృద్ధికి కృషి చేశాడు. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఏ, తిరువాన్‌కూరులో బి.ఎల్ చదివాడు. కొంతకాలం పాటు న్యాయవాద వృత్తి నిర్వహించాడు. అనేక భాషలు అభ్యసించిండు. మంచి పండితుడు. 1926లో అతను నెలకొల్పిన గోలకొండ పత్రిక తెలంగాణ సాంస్కృతిక గమనంలో మైలురాయి. గోలకొండ పత్రిక సంపాదకీయాలు నిజాం ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించినయి. నిజాం ఆగ్రహించి సంపాదకీయాలు సమాచార శాఖ అనుమతితోనే ప్రచురించాలని నిబంధన పెట్టిండు. దాన్ని తిప్పికొడుతూ ప్రతాప రెడ్డి ప్రపంచ మేధావుల సూక్తులను సేకరించి సంపాదకీయానికి బదులుగా ప్రచురించిండు. అది మరింత సమస్యగా ఆనాటి ప్రభుత్వం భావించింది.తెలంగాణలో కవులే లేరని ఒక ఆంధ్ర పండితుడు ఎగతాళి చేస్తే దానికి దీటుగా 350 మంది కవుల రచనలతో గోలకొండ కవుల సంచిక అనే సంకలనాన్ని 1934లో ప్రచురించి తిరుగులేని సమాధానం చెప్పాడు. ఆ సంచిక ఇప్పటికీ అపురూపమైనది. తెలంగాణాలో గ్రంథాలయోద్యమంలో ప్రతాపరెడ్డి ప్రముఖపాత్ర వహించాడు. 1942లో ఆంధ్ర గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించాడు. 1943లో ఖమ్మంలో జరిగిన గ్రంథాలయ మహాసభకు, 1944లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తుకు అతన్ను అధ్యక్షుడు.1951లో ప్రజావాణి అనే పత్రికను ప్రారంభించాడు. 1952లో హైదరాబాదు రాష్ట్రానికి జరిగిన మొదటి ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ తరపున వనపర్తి నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. న్యాయవాదిగా అతను జీవితం ప్రారంభించి, రచయితగా, కార్యకర్తగా, సంపాదకుడుగా జీవితం సాగించి తెలంగాణ ప్రజల హృదయాలలో ముద్రవేసుకున్నాడు. 1953 ఆగష్టు 25న అతను మరణించారు తెలంగాణ ప్రభుత్వం ప్రతాప్ రెడ్డి పేరిట అవార్డ్ ను సాహితీ వేత్తలకు ఇవ్వాలి వారు జన్మించిన జిల్లాకు సురవరంప్రతాప్ రెడ్డి జిల్లా గా పేరు మార్చాలి ప్రతీ జిల్లా కేంద్రం లో వీరి కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి ప్రతీ రచయిత కవి వీరిని ఆదర్శంగా తీసుకుని రచనలు చేయాలి కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మే 28 సాహితీవేత్త సురవరం ప్రతాప్ రెడ్డి జయంతి సందర్భంగా 9848445134

## నెహ్రూ విగ్రహానికి ఘననివాళు లు అర్పించిన కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

భారతదేశ మొదటి ప్రధాని భారతరత్న అవార్డు గ్రహీత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రపురం లో నెహ్రూ విగ్రహం వద్ద స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు వారితో నవీన్ గౌడ్ సామ్రాట్ శ్రీకాంత్ నాయక్ రాంజీ వినోద్ తదితరులు పాల్గొన్నారు



## విజయవంతంగా 2.72 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లోని 23 ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మొత్తంగా 2.72 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు పూర్తయిందని మంగళవారము ఐకెపి ఎపిఎం దేవరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు విజయవంతం అవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



## పార్క్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాసనగర్ కాలనీ బాలవిహార్ పార్క్ ను రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పానగేష్ మంగళవారం పరిశీలించారు పిల్లల ప్లే ఎక్విప్ మెంట్స్ పెద్దల ఓపెన్ జిమ్ సామాగ్రీ ఉంచాల్సిన ప్రదేశాలను కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించిన ఆమె పిల్లల ఆడుకునే సామాగ్రి పెద్దల జిమ్ సామాగ్రి బిగించే పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు ఇంజనీరింగ్ విభాగం డీఈ నరేందర్ ఏఈ దివ్య లను ఆదేశించారు కార్పొరేటర్ దంపతుల వెంట సీఎంమల్లేష్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఐలాపురం ఐలేష్ శ్రీకాంత్ నాయక్ సామ్రాట్ రాంజీ హన్మంతు రమేష్ నాయుడు ధనసిరిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



## పిడుగుపాటుకు గొర్ల కాపరి దుర్మరణం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి గ్రామ శివారులో మంగళవారం పిడుగుపాటుతో వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన గొర్ల కాపరి దాసరి లక్ష్మణ్ (26) దుర్మరణం చెందాడు. మృతుని బంధుమిత్రులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు చేపట్టారు.

## భూ తగాదాతో మహిళా హత్య

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి వేములవాడ**



భూతగాధతో కక్ష్య పెంచుకొని, అడ్డు తొలగించుకోవడానికి రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం పెద్దమ్మ గుడి సమీపంలో బొల్లు మనోజ్ (20) అనే యువకుడు, వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న బొల్లు మల్లవ్వ (57)అనే మహిళను కత్తితో తీవ్రంగా దాడి చేసి హత్య చేసినట్లుగా, దీనికి నిందితుడి తల్లి మోహినమ్మ (52) ప్రోత్సహించిందని, దీనిపై కేసు నమోదుచేసి, ఇరువురి నిందితులను రిమాండ్ కు తరలించినట్లుగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



# శిల్పారామంలో ఆఫ్రికన్ల సందడి

## ఆకట్టుకున్న తెలంగాణ కళా రూపాలు










హైదరాబాద్,మే27(సమయజ్యోతి):

ఆఫ్రికన్ ప్రతినిధులను సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా అలరించాయి.కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పశ్చిమ ప్రాంతాల్లోని 15 దేశాలకు చెందిన 30 మంది ఆఫ్రికన్ ప్రతినిధులు హైదరాబాద్ పర్యటన లో భాగంగా మంగళవారం శిల్పారామం ను సందర్శించారు. ఒగ్గు డోలు బృందంతో అధికారులు ఆఫ్రికన్ ప్రతినిధులు కు స్వాగతం పలికారు. అనంతరం శిల్పారామం లో తెలంగాణ కళా రూపాలను ఆఫ్రికన్ ప్రతినిధులకు ప్రదర్శించారు. కూచిపూడి, ఒగ్గుడోలు, పేరిణి నృత్యాల ను ఆసక్తిగా తిలకించారు.ప్రదర్శనలకు మైమరిచిపోయిన డెలిగేట్ లు కళాకారులతో కలిసి నృత్యం చేసారు. స్టాల్ లను సందర్శించారు. అంతకుముందు ఎలక్ట్రానిక్, హార్డ్‌వేర్ రంగంలో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నగరంలో ఏర్పాటు చేసిన టి -వర్క్ ను సందర్శించి నూతన ఆవిష్కరణ లు తిలకించారు. మైండ్ స్పేస్ లోని

హార్న్ బిల్ స్టూడియో ను సందర్శించారు. పిల్లలను ఆకట్టుకునే కార్టూన్, సినిమాలకు గ్రాఫిక్స్ రూపకల్పన పై నిర్వాహకులు ఆఫ్రికన్ డెలిగేట్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా హనుమాన్ సినిమాకు హార్న్ బిల్ సంస్థ అందించిన విజువల్స్ ఎఫెక్ట్ ను తిలకించి చప్పట్లతో నిర్వాహకులను అభినందించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది.



# వేసవి శిక్షణా తరగతులలో మండల విద్యా శాఖ అధికారి సందర్శన

**గంపలగూడెం సమయజ్యోతి**

గంపలగూడెం మండలం పెనుగొలను శాఖా గ్రంధాలయం నందు ఈ రోజు వేసవి శిక్షణా తరగతులలో భాగంగా విద్యార్థులకు ఈ రోజు నీతి కథలు చెప్పడమైనది. విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ కోసం వారి చేత కథలు చదివించటమైనది. అలాగే hand writting ప్రాక్టీస్ చేయించటమైనది. తదుపరి విద్యార్థుల చేత శ్రీ కృష్ణుడు బొమ్మ డ్రాయింగ్ వేయించటమైనది. ఈ రోజు వేసవి శిక్షణా తరగతులను లిమండల విద్యా శాఖ అధికారి శ్రీ పి.వి.డి.ఎల్. నరసింహరావులి సందర్శించారు. ప్రతి రోజు ఏ కార్యక్రమాలు జరుగుతున్నవో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వేసిన డ్రాయింగ్ ను మరియు వారు చేసిన పేపర్ క్రాఫ్ట్, అలాగే కార్డ్ బోర్డు తో చేసిన బోట్ ను హౌస్ ను చూసి, చేసిన వారిని ప్రోత్సహించి వారికి షిరిడి సాయిబాబా కమిటీ సభ్యులు అందించిన బహుమతులును ఇవ్వటమైనది. అలాగే విద్యార్థులకు లెగ్ అండ్ హ్యాండ్ గేమ్ నిర్వహించటమైనది. తదుపరి విద్యార్థులు పేపర్ క్రాఫ్ట్ మరియు హై స్కూల్ విద్యార్థులు కంప్యూటర్ ప్రాక్టీస్ చేయడమయినది. బాలురచే క్యారమ్స్ మరియు చెస్ ఆటలు అడించటమైనది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏ.వి నరసింహరావు, టి స్వామి దాసు లు, వి నారాయణ రావు,గ్రంథాలయ నిర్వాహకురాలు జె శ్రీలత పాల్గొన్నారు.




# భూముల సర్వేలో సర్వేర్లకు పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి






**కరీంనగర్ సమయజ్యోతి**

భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాల పాటు 269 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లకు శిక్షణను ఇస్తున్నామని అన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో ప్రభుత్వ అవసరాల సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే ,ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయంలో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు క్రమం తప్పకుండా హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో రైతులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందిన వారికి సర్వే పనులు లభిస్తాయని తెలిపారు. గత రికార్డులను పరిశీలిస్తూ క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి సర్వే విధానాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శిక్షణ పొందుతున్న సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# కేటీఆర్ అధిపత్యాన్ని కట్టడి చేయడానికే కవిత లేక

- కన్న కూతురిని కలవలేని స్థితిలో కేసీఆర్
- అన్నలు వదిలిన బాణాలు తిరిగి వారి మీదకే..
- బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి

**సమయజ్యోతి మొగుళ్ళ పల్లి:**



బీఆర్ఎస్ లో కేటీఆర్ అధిపత్యాన్ని కట్టడి చేసేందుకే ఎమ్మెల్సీ కవిత తన తండ్రి కేసీఆర్ కు లేఖ రాయాల్సి వచ్చిందని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ తన కన్న కూతురు కవితను కలుసుకునే పరిస్థితిలో లేకపోవడం దారుణమన్నారు. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత అంగీకరించడం లేదన్నారు. అన్న ఒంటెద్దు పోకడలను సవాల్ చేయడమే కవిత లక్ష్యంగా ఎంచుకుందన్నారు. తండ్రి కేసిఆర్ కు కవిత రాసిన లేఖలో కాంగ్రెస్ పై ప్రేమ, బీజేపీపై ద్వేషం ఉన్నట్లు బయటపడిందన్నారు. సామాజిక తెలంగాణ గురించి కవిత మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బీసీ, ఎస్సీ, ఎస్టీలను పట్టించుకోని వారు ఇప్పుడు వారి సమస్యలపై ఉద్యమించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణలో కేసీఆర్, ఉమ్మడి ఏపీలో వైయస్సార్ కుటుంబాలు అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా ఆస్తులు సంపాదించుకున్నాయని, ఇప్పుడు ఆస్తులు, పదవుల పంపకాల్లో తేడాలు రావడంతో కుటుంబాల్లో వివాదాలు తలెత్తాయని ఆరోపించారు. ఒకప్పుడు అన్నల కోసం, వదినల కోసం బాణాలు గా మారిన చెల్లెళ్లు..ఇప్పుడు అధికారం కోసం, ఆస్తుల కోసం అన్నల మీదే బాణాలు గురిపెట్టే పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు.

**-కాంగ్రెస్ కవితను పావుగా వాడుకుంటుంది**

అన్నల మీదకు చెల్లెళ్లను ఉసిగొల్పడంలో కాంగ్రెస్ పార్టీది కీలక పాత్ర అని పెండ్లి మల్లారెడ్డి ఆరోపించారు. ఏపీలో వైయస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడే షర్మిలను ఆయన పైకి ఉసిగొలిపి..ఇప్పుడు పీసీసీ అధ్యక్ష పదవి కట్టబెట్టారని విమర్శించారు. అలాగే తెలంగాణలో కేసీఆర్ కుమార్తె కవితను కూడా కాంగ్రెస్ పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం పావుగా వాడుకుంటుందన్న వాదన బలపడుతుందన్నారు. తండ్రులు సంపాదించిన అక్రమాస్తులు, అధికారం కోల్పోయిన తర్వాత రాజకీయ పదవుల పంపకాల్లో వచ్చిన తేడాలే ఈ కుటుంబ వివాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ బలపడుతుందని, బీఆర్ఎస్ పార్టీ పుట్టి మునిగిపోయిందని చెప్పుకొచ్చారు.

# కరీంనగర్ జిల్లా PETA నూతన కార్యవర్గాన్ని సన్మానించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ సమయజ్యోతి**

వ్యాయామ ఉపాధ్యాయులు సమాజంలో చాలా కీలకమని మరియు వారి ద్వారానే విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు విజయం సాధించే మార్గాలు తెలుస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థలు అధినేత మరియు విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో నూతనంగా ఏర్పడిన కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులను ఘనంగా సన్మానించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాయామ విద్య ద్వారా విద్యార్థులకు అనేక లాభాలు జరుగుతాయని మరియు విద్యను అత్యుత్తమ మార్గంలో బోధించేది వ్యాయామ విద్య ఉపాధ్యాయులు మాత్రమేనని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ ప్రతి ఒక్కరు వ్యాయామ ఉపాధ్యాయుల మాటలను అనుసరించి అమలుపరిచి విజయం వైపు పయనించాలని సూచించారు కరీంనగర్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉన్నదని మరియు వారి ద్వారా కరీంనగర్ జిల్లా ఖ్యాతి రెట్టింపు అవుతున్నాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు అదేవిధంగా పెటా వారికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల వారి తరపున అన్నివేళలో అందుబాటులో ఉంటామని మరియు వారు చేపట్టే కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు ఈ క్రమంలో ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పాటైన కరీంనగర్ జిల్లా న్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం కార్యవర్గాన్ని వారు సన్మానించారు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ శంకరయ్య గారిని, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సిహెచ్ శ్రీనివాస్ గారిని మరియు సంఘ గౌరవ అధ్యక్షులు ఎస్.సారయ్య మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ బి. జ్యోతి గార్లను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెటా సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి టెంపుల్, కాలనీ ప్రజల అవసరాల కోసం బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్

- బండి సంజయ్ కికృతజ్ఞతలు తెలిపిన దేవాలయ కమిటీ బాధ్యులు, కాలనీ ప్రజలు

**తిమ్మాపూర్ సమయజ్యోతి**

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయము, స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ వేయించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి గుడి , స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం దేవాలయ, కాలనీ చౌరస్తాలో బోర్ వేయించాలని వినతిపత్రం సమర్పించారు. ఆ సమయంలో తప్పకుండా బోరు వేయిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బోర్ వెల్ వేసినందుకు దేవాలయ, కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర లు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు దేవాలయ కమిటీ , కాలనీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.



# భట్టితో త్రీమెన్ కమిటీ భేటీ 29వ తేదీన సబ్ కమిటీ- సమావేశం

**హైదరాబాద్,మే27సమయజ్యోతి**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముగ్గురు సీనియర్ ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది.) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో త్రిమెన్ కమిటీ- అధికారులు మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ- సీఎంకు వారు వివరించారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజాభవన్ లో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు త్రిమెన్ కమిటీ- అధికారులు వివరించారు. అయితే, ఈ నెల 29వ తేదీన సబ్ కమిటీ- సమావేశం నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఆ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అంశాలు, వాటి పరిష్కారానికి సంబంధించిన సమాచారాన్ని సబ్ కమిటీ- భేటీలో వివరించాలని అధికారుల కమిటీ-కి డిప్యూటీ- సీఎం సూచనలు చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు అంబరాన్ని అంటాలని చెప్పుకొచ్చారు. రాష్ట్ర కీర్తి ప్రతిబింబించేలా విజయోత్సవాలు నిర్వహించాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

# కాళేశ్వరం కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరు?

**హైదరాబాద్,మే27సమయజ్యోతి**

కాళేశ్వరం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జూన్ 5వ తేదీన పీసీ ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరు కావాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. గులాబీ బాస్ కి కాళేశ్వరం మిషన్ నోటీసులు ఇచ్చినప్పటికీ నుంచి పార్టీలో కమిషన్ ముందు హాజరు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది.. కానీ, చివరకు వచ్చే నెల 5న విచారణకు వెళ్లడానికి నిర్ణయం తీసుకున్నారు కేసీఆర్. మరోవైపు, జూన్ 6న ఈ-టె-ల రాజేందర్, చివరగా జూన్ 9వ తేదీన హరీష్ రావు హాజరవ్వాలని నోటీసుల్లో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా-టైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. అయితే, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈ-టె-ల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీ-సులు అందజేసింది.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దు

**హుస్నాబాద్ మే27 సమయజ్యోతి**

బ్యాంకు అధికారులమని ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు పాస్వర్డ్,ఓటీపీ అడిగితే ఎవరికీ తెలుపవద్దని హుస్నాబాద్ ఏఎస్ఐ మణెమ్మ అవగాహన కల్పించారు.మంగళవారం నాగారంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కూలీకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చెయాలన్నారు,రోడ్డు ప్రమాదాల సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలన్నారు.పోలీస్ శాఖ మహిళల రక్షణకు పెద్దపీట వేస్తుందన్నారు.అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయని మోసం చేసేవారు వస్తే జాగ్రత్తగా ఉండాలన్నారు.ప్రజలు,మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి,షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి,షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చనే అంశాల గురించి తెలిపారు.ర్యాగింగ్ ఇవిటీజింగ్ పోక్స షీ టీమ్స్ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి,అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్,మాటలు నమ్మవద్దన్నారు.సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని మహిళల భద్రతకు ఎల్లవేళలా తాము అందుబాటులో ఉంటామని మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అన్నారు.గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు.సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉందని దానికి అలవాటు పడి బానిసలు కావద్దని సూచించారు.పిల్లలను ఈ వేసవిలో గమనించలన్నారు.రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీ టీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్,హుస్నాబాద్ షీ టీమ్ బృందం,హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి,స్వప్న,కానిస్టేబుల్ కృష్ణ,




# నవయుగ వైతాళికుడు సురవరం

## గోల్కొండ పత్రికతో దురాగతాలపై పోరాటం-నేడు సురవరం జయంతి

హైదరాబాద్,మే27(సమయజ్యోతి):

తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు వర్సిటీకి పెట్టడం ద్వారా ఆ మహనీయుడిని గుర్తించుకున్న వారం అయ్యాం. గతంలో సిఎం కెసిఆర్ సహా మంత్రులు తెలువర్సిటీకి పేరు పెడతామని ప్రకటించినా పదేళ్లుగా ఆ మహానుభావుడి గురించి చర్చించుకోలేదు. ఆయన పేరును యూనివర్సిటీకి పెడతామన్న వారు మళ్లీ మాట్లాడ లేదు. జయంతి సందర్భంగా దండలేసి చేతులు దులుపుకోవడంతోనే కాలం గడిచిపోయింది. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం ఆయన పేరును తెలుగు వర్ఇసటీకి పెట్టి ఆయనకు నివాళి అర్పించిందనే చెప్పాలి. సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28న మహబూబ్‌నగర్ జిల్లా ఇటిక్యాలపాడు గ్రామంలో జన్మించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపకుల్లో ఒకరైన ప్రతాపరెడ్డి తెలుగు లిపిలో ఆవశ్యక సంస్కరణల గురించి విశేష పరిశోధన చేశారు. సాహిత్యం, చరిత్ర, సంస్కృతి మూర్తీభవించిన మహోన్నతుడు ప్రతాపరెడ్డి. తెలంగాణలో సురవరం ప్రతాపరెడ్డి 'గోల్కొండ పత్రిక' స్థాపించి ఎనలేని సేవ చేశారు. ఆనాడు హైదరాబాదులో తెలుగు మాట్లాడే వారే అరుదు. అలాంటి రోజుల్లో ధైర్యంగా తెలుగు పత్రిక స్థాపించి దాని సంపాదకుడిగా బాధ్యతలు నిర్వహించి పత్రికను క్రమం తప్పకుండా వెలువరిస్తూ ఇతోధిక సేవ చేశారు.

తన శక్తినంతా ధారపోసి గోల్కొండ పత్రికను నడిపి, తెలంగాణ వాసుల్ని జాగృతం చేసిన మహానుభావుడాయన. తెలంగాణలో కవులులేరు అనే అపప్రథ పోగొట్టడానికి 354 మంది తెలంగాణ కవుల కవితలు, పద్యాలతో 'గోల్కొండ కవుల సంచిక'ను ఆయన వెలువరించారు. ఇది తెలుగు కవితా సంకలనాలలో మణిదీపంగా వెలుగొందు తోంది. తెలంగాణ కవులకు అది ఒక శంఖారావం అయింది. గ్రంథాలయోద్యమ రథసారథుల్లో ప్రతాపరెడ్డి ముఖ్యులు. ఎన్నో సారస్వత విద్యా సంస్థలను నిర్వహించారు. వాల్మీకి రామాయణాన్ని విపులంగా పరిశీలించి ప్రాచ్య, పాశ్చాత్య దృక్పథంతో ఎన్నో చారిత్రక సాంస్కృతిక అంశాలను వివరిస్తూ 'రామాయణ విశేషాలు' అన్న గ్రంథాన్ని రచించారు. అలాగే హిందువుల పండుగలు, వాటి పుట్టుపూర్వోత్తరాలు, చారిత్రక సాంఘిక ప్రాముఖ్యం, ఆచార వ్యవహారాలు, పండుగలలోని పరమార్థం తెలుపుతూ రాసిన పుస్తకం 'హిందువుల పండుగలు' విశేషాదరణ పొందింది. సురవరం ప్రతాపరెడ్డి పేరు చెప్పగానే ప్రతి తెలుగువాడికీ గుర్తుకొచ్చే పుస్తకం 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'. ఇది ఆయన అంతిమ రచన. అత్యంత ప్రశస్తమైన రచన. వేయి సంవత్సరాల సాహిత్య సంపద ఆధారంగా తెలుగు ప్రజల చరిత్రను స్ఫూర్తిదాయకంగా ఆయన వివరించారు. తెలంగాణకు, తెలుగుకు ఎంతో సేవ చేసిన సురవరం ప్రతాపరెడ్డి 1953 ఆగస్టు 25న




కీర్తిశేషుడు అయ్యారు. ఆయన సేవలను స్మరించుకుంటున్నా నేటికీ గుర్తుంచుకునే కార్యక్రమం చేపట్టలేదు. తెలంగాణ ఏర్పడ్డ పదేళ్ల తరవాత తెలుగు విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టి స్మరించుకోవడం స్వాగతించాల్సిన విషయం. తెలుగసాహిత్య చరిత్రలో ఆయనదో పుట ఉంటుందనడంలో సందేహం లేదు.

# రాజకీయ వ్యవస్థలో కేటీఆర్ అజ్ఞాని

## శకుని పాత్ర పోషిస్తున్న మాజీ మంత్రి-ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్

హైదరాబాద్,మే27(సమయజ్యోతి):

తెలంగాణ రాజకీయాల్లో కేటీఆర్ అజ్ఞాని అని,మాజీమంత్రి కేటీఆర్‌పై తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ శకుని పాత్ర పోషిస్తున్నారని మెట్టు సాయి కుమార్ విమర్శించారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని పొదుపుగా మాట్లాడాలని స్ట్రాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం గాంధీ భవన్‌లో మెట్టుసాయి మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ గురించి పది నిమిషాల పాటు ఆలోచిస్తే.. మీ పార్టీలో ఆ నలుగురు తప్ప ఎవరూ ఉండరని మెట్టు సాయి కుమార్ అన్నారు. తెలంగాణలో కేటీఆర్ భాషలోనే ఆయనకు సమాధానం చెబుతామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. డ్రగ్స్ మత్తులో తెలంగాణ భవన్‌లో కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం మీద కేటీఆర్ చిల్లర మాటలు మాట్లాడు తున్నారని ధ్వజమెత్తారు. డ్రగ్స్ టెస్టుకు సిద్ధమా అని తమ నేతలు చేసిన ఛాలెంజ్‌కి కేటీఆర్ భయపడిపోయారని విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌ని విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. తెలంగాణను పది సంవత్సరాల పాటు కొరివిదెయ్యంలాగా పీల్చుకొని తిన్నది మీరు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దెయ్యం లాంటిదని కేటీఆర్ అంటున్నారని.. ఆయన సోదరి కవిత దెయ్యం అనే పదం వాడింది..నీ గురించా, నీ మామ గురించా మీకే తెలియాలని అన్నారు. దెయ్యం, శకుని అన్ని బీఆర్ఎస్‌లోనే ఉన్నాయని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన అరాచకాలను ఇంకా తెలంగాణ ప్రజలు మర్చిపోలేదని అన్నారు. కేసీఆర్ యువజన కాంగ్రెస్ నాయకుడిగా గతంలో పనిచేశారని.. ఈ విషయం కేటీఆర్ తెలుసుకోవాలని చెప్పు కొచ్చారు. రేవంత్‌రెడ్డి కొట్టిన దెబ్బకు బీఆర్ఎస్ అధో పాతాళానికి పోయిందని విమర్శించారు. దివంగత నేత వైఎస్సార్‌ని ఆదర్శంగా తీసుకొని రేవంత్‌రెడ్డి స్వర్ణయుగం లాగా తెలంగాణను పాలిస్తున్నారని మెట్టు సాయి కుమార్ పేర్కొన్నారు.

# మోడీ హయాంలో దేశం ఆర్థికంగా బలోపేతం

**ఎకానమిలో నాలుగో స్థానంలో భారత్**

**అంజయ్యకు జరిగిన అవమానే..రేవంత్‌కు జరిగింది**

**సిఎం రేవంత్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాహుల్**

**ఆపరేషన్ సిందూర్, ఆర్మీని అవమానిస్తే ప్రజలు సహించరు**

**మోడీ 11 ఏళ్ల పాలనను చూసి తట్టుకోలేక పోతున్న ఖర్గే**

**బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్**



హైదరాబాద్,మే27(సమయజ్యోతి):

మోదీ పాలనలో న్యాయవ్యవస్థ బలోపేతం అయిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎకానమీలో పదోస్థానంలో ఉండేదని.. మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిందని.. అయినా ప్రధానిగా మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడమనేది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా చూడాలని లక్ష్మణ్ తెలిపారు. గతంలో అంజయ్యకు అవమానం జరిగిందని..ఇప్పుడు రేవంత్‌రెడ్డికి జరుగుతుందని లక్ష్మణ్ గుర్తుచేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపి లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిస్తే చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. కొంతమంది ఆపరేషన్ సిందూర్‌ను, ఆర్మీని అవమానించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ నోటీసులకు సమాధానం ఇస్తారని లక్ష్మణ్ చెప్పుకొచ్చారు. మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్‌ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని విమర్శించారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో చేయలేనిది మోదీ 11 ఏళ్లలో చేశారని అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో దేశం అగ్రస్థానంలో ఉందని లక్ష్మణ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ రూ. 50లక్షల కోట్లలో.. కేవలం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రూ. 11లక్షల కోట్లను మోదీ కేటాయించారని లక్ష్మణ్ స్పష్టం చేశారు. మోదీ హయాంలో దేశం వందశాతం అభివృద్ధి చెందితే కాంగ్రెస్ హయాంలో 50శాతం కూడా అభివృద్ధి చెందలేదని విమర్శించారు. మోదీ హయాంలో 7.4శాతం జీడీపీ వృద్ధి చెందిందని గుర్తుచేశారు. అతి త్వరలోనే మూడో ఆర్థిక దేశంగా భారతదేశం అవతరించపోతుందని ఉద్ఘాటించారు. ఇప్పటి-కై-నా మల్లికార్జునఖర్గే ఆలోచించి మాట్లాడాలని లక్ష్మణ్ హితవు పలికారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన పైనా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే విషం చిమ్మారని లక్ష్మణ్ ఆరోపించారు. మీడియా స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇచ్చారు.. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారు మోడీ.. దేశంలో అభివృద్ధి తారాస్థాయికి చేరుకుంటుందని గుర్తు చేశారు. కానీ, ఎమర్జెన్సీ పెట్టింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. అయితే, ప్రపంచంలో నాల్గవ ఆర్థిక శక్తిగా భారత్ చేరుకుంది.. బీజేపీ, మోడీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతుందన్నారు. ఇక, పేదరికం అనుభవించిన వ్యక్తి మోడీ అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. మోడీనీ కులం పేరుతో రాహుల్ గాంధీ దూషించారు.. ఇక, రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే భయంకరమైన కలలు కంటున్నాడని ఎద్దేవా చేశారు. దేశంలో యువత ఉద్యోగాలు చేసే వారుగా కాకుండా.. ఉద్యోగాలు ఇచ్చే వారీగా తయారు చేస్తున్నారు మోడీ అని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రతిష్ట పెరుగుతుంటే.. మోడీనీ నాయకునిగా కీర్తిస్తుంటే గర్వకారణం కాదా అనేది ఖర్గే చెప్పాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.
అయితే, ఆపరేషన్ సింధూర్ లాంటి దాడులతో పాకిస్తాన్ కు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా చెశారా అని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో భారత ప్రజలు లేరు.. రేవంత్ రెడ్డి మూడు రోజులు ఢిల్లీలో పడిగాపులు పడ్డారు.. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదని విమర్శించారు. ఇది తెలంగాణ ప్రజలకు అవమానం.. గతంలో అంజయ్యకు కూడా అవమానం జరిగింది.. ఢిల్లీకి వెళ్ళి కలవడంలో తప్పులేదు.. కానీ, ఇలా పడిగాపులు పడడం తెలంగాణ ప్రజలకు అవమానం అని పేర్కొన్నారు. ఇక, బీజేపీ వెనుక రాజకీయాలు, వెన్నుపోటు రాజకీయాలు చేయదు.. ఏదైనా సరే ముందు నుంచే చేస్తుందని లక్ష్మణ్ చెప్పుకొచ్చారు.

# సిఎంను కలవడానికి వెళితే అరెస్టులా

## సర్పంచ్‌ల అరస్ట్ అక్రమం: సర్పంచ్‌ల ఫోరమ్

బచ్చన్నపేట,మే27(సమయజ్యోతి):

ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచ్‌లను అరెస్టులు చేయడమేనా అని జనగామ జిల్లా మాజీ సర్పంచ్‌ల ఫోరం బచ్చన్నపేట మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేశామని ప్రభుత్వం పేపర్ ప్రకటనకే తప్ప ఇప్పటివరకు గ్రామపంచాయతీలకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు వచ్చే సర్పంచులను ఎక్కడికి అక్కడ అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు చెల్లించకపోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అరెస్ట్ అయినవారిలో వడ్డేపల్లి మల్లారెడ్డి, కోనేటి స్వామి, ముసిని సునీత రాజు గౌడ్, ఎండీ కలిలా బేగం ఆజాం, తాతిరెడ్డి భవాని శశిధర్ రెడ్డి, పర్వతం మధు ప్రసాద్ తదితరులున్నారు.

# వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కన్నుమూత

ఖమ్మం,మే27(సమయజ్యోతి):

వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ గుండెపోటుతో మంగళవారం ఉదయం కన్నుమూశారు. నాలుగు రోజుల క్రితం అస్వస్థతకు గురైన ఆయన.. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గతవారం ఖమ్మంలోని ఆయన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మదన్ లాల్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మదన్ లాల్ మరణంతో వైరా నియోజకవర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు నేతలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ- చేసి పరాజయం పొందారు. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ వైరా నియోజకవర్గం ఇంచార్జిగా ఉన్నారు.

# 20కోట్ల అప్పు తీర్చలేక అవస్థలు

## వ్యక్తి సహా ఏడుగురు కుటుంబ సభ్యుల ఆత్మహత్య

న్యూఢిల్లీ,మే27(సమయజ్యోతి):

హర్యానాలోని పంచకులలో ఏడు మంది విషం తాగి కారులో బలవన్మరణానికి పాల్పడిన విషయం కలకలం రేపింది. ప్రవీణ్ మిట్టల్ అనే వ్యక్తికి చెందిన కుటుంబం ప్రాణాలు కోల్పోయింది. అయితే ఆ ఫ్యామిలీ సుమారు 20 కోట్ల అప్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రవీణ్ మిట్టల్‌తో పాటు- ఆయన భార్య, తల్లిదండ్రులు, ముగ్గురు పిల్లలు కారులో సామూహిక ఆత్మహత్యకు పాల్పడ్డారు. సూసైడ్ నోట్ రాసి వదిలినట్లు- గుర్తించారు. అంత్యక్రియలను సందీప్ అగర్వాల్ నిర్వహించాలని కోరుతూ ఆ నోట్‌లో తెలిపారు. అయిదు రోజుల క్రితం ఆ వ్యక్తితో ప్రవీణ్ మిట్టల్ ఫోన్‌లో మాట్లాడినట్లు- తేల్చారు.వివరాల్లోకి వెళ్తే.. ప్రవీణ్ మిట్టల్ కొన్నేళ్ల క్రితం హిమాచల్ ప్రదేశ్‌లోని బడ్డిలో చెత్త ఫ్యాక్టరీ పెట్టాడు. రుణం తీర్చని కారణంగా ఆ షాపును బ్యాంకు వాళ్లు కొన్నాళ్లకు సీజ్ చేశారు. తీవ్రమైన అప్పుల్లోకి వెళ్లిన మిట్టల్.. పంచకుల నుంచి డెహ్రాడూన్‌కు వెళ్లాడు. ఆరేళ్ల పాటు కుటుంబానికి దూరంగా ఉన్నాడు. ఇంటి నుంచి వెళ్లిపోయిన టైంలో మిట్టల్‌కు 20 కోట్ల అప్పు ఉన్నట్లు సందీప్ అగర్వాల్ చెప్పాడు. కొన్నాళ్లు పంజాబ్‌లోని ఖరార్‌కు మకాం మార్చాడు. ఆ తర్వాత హర్యానాలోని పింజోర్‌కు వెళ్లాడు. నెల క్రితమే అతను పంచకులకు మళ్లీ వచ్చినట్లు- తెలుస్తోంది. మిట్టల్ సొంత పట్టణం హిసార్‌లోని బర్వాలా. కొన్నాళ్ల నుంచి పంచకులలోని సాకేత్రి ప్రాంతంలో ట్యాక్సీ డ్రైవర్‌గా చేస్తున్నాడు. అతని వద్ద ఉన్న రెండు ఫ్లాట్లు-, వాహనాలను ఇటీవల బ్యాంక్ సీజ్ చేసింది. డెహ్రాడూల్‌లో ఉంటున్న మిట్టల్ ఫ్యామిలీ.. సోమవారం భగేశ్వర్ ధామ్ ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్లారు. ఆ ఈవెంట్‌కు హాజరై ఇంటికి వస్తున్న సమయంలో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

# అవినీతిలో మునిగిన బిఆర్ఎస్ నేతలు

## నీతులు పలికితే జనం నమ్మరు

## లీక్కర్ కవిత ఎవరికి నీతులు చెబుతారు

## మండిపడ్డ బిజెపి నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

హైదరాబాద్,మే27(సమయజ్యోతి):



బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచిన బీఆర్ఎస్ ఇప్పుడు నీతి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. లిక్కర్ కేసులో జైలు నుంచి వచ్చి కవిత ఎవరికి నీతి పాఠాలు చెబుతోందని అంటూ ప్రశ్నించారు. కుంభకోణాలకు సంబంధించి కేసీఆర్, కేటీఆర్‌లకు నోటీసులు వచ్చాయని, ఇవి రాజకీయ నోటీసులు కాకుండా అవినీతి ఆరోపణలపై విచారణ నోటీసులేనని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేతగా, ఎమ్మెల్యేగా విఫలమయ్యారు. కేటీఆర్ ఇప్పటికే అనేక విచారణలకు లోనవుతున్నారు. ఇదే సమయంలో హరీష్ రావు, కవిత వంటి నేతలు కూడా అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. అందుకే ఈ నేతలు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. ఈటల రాజేందర్‌కు వచ్చిన నోటీసులపై పార్టీ స్థాయిలో చర్చించి తదుపరి కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. ఈటలపై విచారణ జరుగుతుంది. ఈ విచారణలో బీఆర్ఎస్ నేతల అవినీతి ఆరోపణలు బట్టబయలవుతాయని మేము ఆశిస్తున్నాం, అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. కవిత లేఖ బయటకు వచ్చిందన్నదే కాదు.. డీల్ బయటపడినందుకే వాళ్లకు భయం అంటూ బీఆర్ఎస్ నేతలను మరోసారి విమర్శించారు. నీతి ఆయోగ్ 10వ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రభాకర్ తెలిపారు. అయితే 9వ సమావేశానికి హాజరుకాలేదని గుర్తుచేస్తూ, అప్పుడు ముఖ్యమంత్రి ఎవరినిమిత్తం, ఎందుకోసం గైర్హాజరయ్యారనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. నీతి ఆయోగ్ సమావేశాల ఉద్దేశం రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న దానిపై కేంద్రం నమ్మకం పెట్టుకున్నదని ఆయన అన్నారు. రెవంత్ రెడ్డి ఫెడరల్ స్ఫూర్తితో సమావేశంలో పాల్గొనడం సానుకూల పరిణామం. కానీ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పాటించడం లేదు. కనీసం ఇప్పుడు అయినా వాటిని అమలు చేయాలని అధికార యంత్రాంగానికి సీఎం ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

# వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే నోటీసులు

## కెటిఆర్‌కు నోటీసుల వెనక కాంగ్రెస్ కుట్రలు-మండిపడ్డ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట,మే27(సమయజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మాజీ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. అవినీతి విషయంలోనే అద్భుత ప్రగతి సాధిస్తున్నదని ధ్వజమెత్తారు. అన్ని శాఖల్లో కమిషన్లే వారి ఎజెండా అని మండిపడ్డారు. ఏ మంత్రి ఎంత సంపాదించాలి, సీఎం సీటుకు ఎట్లా పోటీపడాలన్న సోయి తప్ప మరొకటి లేదన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి దోచుకునే విషయంలో పోటీపడుతున్నారని చెప్పారు. సూర్యాటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్‌కు మరోసారి నోటీసులు, సిరిసిల్ల క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడిని ఖండించారు. ప్రశ్నిస్తున్న వాళ్లకు నోటీ-సులు ఇప్పించి బయపెట్టాలని చూస్తున్నారు. నేషనల్ హెరాల్డ్ చార్జిషీట్‌లో రేవంత్ పేరును ఈడీ పేర్కొన్నప్పటికీ.. మోదీని కలవడానికి వెల్లాడంటేనే ఆయన బుద్ధి అర్థమవుతుంది. దీనినిబట్టి రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ దోస్తీ ఎట్లుందో తెలుస్తుంది. రేవంత్ చిల్లర చేష్టలతో రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడు. అందాల పోటీలతో ప్రపంచం ముందు తెలంగాణ పరువు తీసిండు. కేటీఆర్‌కు నోటీ-సులిస్తే బయపడతామనుకుంటున్నారా?. ఆనాడు కేటీఆర్ స్వయంగా 8 గంటలు కూర్చుని చెప్పిన విషయం మీకు గుర్తుకులేదా అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కేటీఆర్ క్రేజ్ పెరుగుతుందని రేవంత్ ఏడుస్తున్నది.



తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఇతర దేశాల ఆహ్వానం మేరకు వెళ్తున్నాడని తట్టుకోలేక పోతున్నారు. వాటికీ హాజరుకాకుండా ఆపాలనే అక్కసుతోనే నోటీసులు ఇచ్చారు. నోటీసులతో చిల్లర డ్రామాలు చేస్తూ మరింత నవ్వుల పాలవుతున్నారు. చిల్లర రాజకీయాలతో బీఆర్ఎస్ కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయలేరు. 18 నెలలైనా ఇంకా బీఆర్ఎస్ మీద ఏడుపు తగ్గలేదు. కేసీఆర్ కాళేశ్వరం ఎందుకు కట్టిండో కాంగ్రెస్‌కు అవగాహన లేదు. మన నీళ్లను చంద్రబాబు తీసుకెళ్తుంటే సోయిలేదు. చిల్లర చేష్టలు మానుకొని ఇకనైనా అభివృద్ధిపై దృష్టి సారిస్తే మంచిదన్నారు. ప్రోటోకాల్ చూడాల్సిన బాధ్యత ఆఫీసర్ల పని. కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ చిల్లర మూకలకు ఏంపని. కేటీఆర్ క్రేజ్ ఖండాతరాలకు వ్యాపించింది. ఆ ఏడుపుతోనే తమ నాయకుడిపై చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పనికిమాలిన చర్యలతో మరింత అభాసుపాలవుతున్నది. రేవంత్ బాసులనే తరిమికొట్టి తెలంగాణ తెచ్చినోళ్ళం. ఆయన చిల్లర చేష్టలకు భయపడతామా. తస్మాత్ జాగ్రత్త.. ఒళ్ళు దగ్గర పెట్టుకుని పనిచేయండని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు సిరిసిల్ల క్యాంప్ కార్యాలయంపై దాడి ఘటనపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఘాటుగా స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారని విమర్శించారు. అందాల పోటీల నిర్వహణలో విఫలమై ప్రపంచం ముందు తెలంగాణ పరువు పోగొట్టారని, కేటీఆర్ విజన్ ఖండతరాలు పాకుతుంటే ఓర్వలేకే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ చేష్టలతో త్వరలో ప్రజల్లో తిరుగుబాటు ఖాయమని, కాంగ్రెస్ పీడను ఎప్పుడు వదిలించుకోవాలని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని జగదీష్ రెడ్డి అన్నారు.

# ప్రశ్నించే వారిపై కేసులు పరిపాటిగా మారింది

## నిర్బంధం ఇలాగే కొరసాగితే ప్రజలే తిప్పి కొడతారు

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్,మే27(సమయజ్యోతి):**

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారని ఆయన హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జాతీయ అంశాల మీద అనేకసార్లు స్పందించారు.. ఆదానీ బొగ్గు విషయంలో గానీ, ఢిల్లీ నిరసనలో మరణించిన ఉత్తర భారత రైతుల కుటుంబాలను ఆదుకున్నది కేసీఆర్ మాత్రమే.. ఈ తరంతో పాటు-, భవిష్యత్ తరాలకు ఇప్పుడున్న పరిస్థితులకన్నా మెరుగైన జీవనం లభించే విధంగా పాలకుల చర్యలు ఉండాలి.. లేకుంటే చరిత్రలో వారికి స్థానం ఉండదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వ వైఫల్యాలు అన్ని మీడియా సంస్థల వార్తలతోనే తేలిపోయింది. అయినప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. యాసంగి కోతలు పూర్తయి వానాకాలం వచ్చినప్పటికి నెలల తరబడి కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుంది. ధాన్యం కొనుగోళ్లలో అడ్డగోలుగా కోతలు విధిస్తున్నా రైతుల అభ్యంతరాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. మిల్లర్లను ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోమం టున్నారు.. సీఎం ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదు అంటే అసలు పాలన మీద పట్టుందా..? ప్రశ్నించిన వారిని దబాయిస్తున్నారు.. వారి మీద కేసులు పెట్టి వేధిస్తున్నారు. ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో రైతులను వ్యవసాయం విషయంలో, పంటల సాగు విషయంలో ఇక్కడి వాతావరణ పరిస్థితులు వివరించి పంటల మార్పిడిని ప్రోత్సహించాం. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ వంటి పంటల సాగును ప్రోత్సహించాం. 60 లక్షల ఎకరాలలో వరి సాగు నుండి 20 లక్షల వరకు ఇతర పంటల వైపు మల్లాలని చైతన్యం చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో 35, 40 వేలు ఎకరాలలో ఉన్న ఆయిల్ పామ్ సాగును 2 లక్షల ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగును పెంచాం. వంట నూనెల కోసం దిగుమతుల మీద ఆధారపడకుండా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తే లక్ష కోట్ల వరకు ఆదా అవుతుందని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాం. ఈ దేశ విశాల



ప్రయోజనాల కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్న అంశాలను కేంద్రానికి వివరించాం. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపి మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు.

# సెప్టెంబర్ 15 వరకు ఐటిఆర్ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ,మే27(సమయజ్యోతి):**

ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలుపై ఐటీ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్ను రిటర్నుల దాఖలు తుది గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఐటీ- విభాగం కీలక ప్రకటన జారీ చేసింది. నిజానికి 2024-25 ఆదాయపు పన్ను దాఖలు చేసే తుది గడువు ఈ ఏడాది జులై 31తో ముగియనుంది. ఆ గడువును ఐటీ విభాగం తాజాగా సెప్టెంబర్ 15 వరకు పెంచింది. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం అయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు- ఐటీ- విభాగం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నోటిఫై చేసిన ఐటీ-ఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా సిస్టమ్‌ను సిద్ధం చేయడానికి కొంత సమయం పడుతుందని, ఈ క్రమంలో ఎలాంటి అవాంతరాలు ఎదురు కాకుండా రిటర్నులు ఫైల్ చేయడం కోసం జులై 31తో ముగియనున్న గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగిస్తున్నట్టు- ఆదాయపు పన్ను శాఖ వెల్లడించింది.

# తొలిరోజు మహానాడు గ్రాండ్ సక్సెస్

## నేతలను అభినందించిన చంద్రబాబు

**కడప,మే27(సమయజ్యోతి):**

కడప జిల్లా వేదికగా తెలుగుదేశం మహానాడు పండుగ మూడురోజుల పాటు- ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని టీడీపీ శ్రేణులు మహానాడు వేడుకలో పాలుపంచుకున్నారు. కార్యకర్తలకు, నేతలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కడపలో టీడీపీ హై కమాండ్ భారీ ఏర్పాట్లు చేసింది. ఈక్రమంలో మంగళవారం నాడు నిర్వహించిన మహానాడు సూపర్ సక్సెస్ అయింది. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నేతలతో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భేటీ- అయ్యారు. తొలి రోజు మహానాడు జరిగిన తీరుపై సమీక్షించారు. మొదటి రోజు మహానాడు గ్రాండ్ సక్సెస్ అంటూ చంద్రబాబు కితాబిచ్చారు. కొందరు నేతలు అద్భుతంగా మాట్లాడారంటూ చంద్రబాబు అభినందనలు తెలిపారు. -టైమింగ్ పాటిస్తూనే చక్కగా మాట్లాడిన నేతలకు చంద్రబాబు అభినందనలు చెప్పారు. మహానాడు తొలి రోజున పక్కా -టైమింగ్ పాటించడంపై సమావేశంలో ప్రస్తావించారు. బుధవారం కూడా ఇదే తరహాలో సమయపాలన పాటిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు.

# ఉభయ తెలుగు రాష్ట్రాలకు కొత్త జడ్జిలు

**న్యూఢిల్లీ,మే27(సమయజ్యోతి):**

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఏపీ హైకోర్టుకు, కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ సుమలత తెలంగాణ హైకోర్టుకు, కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు, పాట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం పేర్కొంది.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

## ఛత్తీస్‌ఘడ్‌లో 18మంది లొంగుబాటు

**రాయపూర్,మే27(సమయజ్యోతి):**

దేశ వ్యాప్తంగా మావోల ఏరివేతకు కేంద్రం పూనుకుంది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో తిష్ట వేసిన మావోయిస్టుల ఏరివేతకు ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఇక ఇటీ-వల కాలంలో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. పెద్ద ఎత్తున మావోయిస్టులు హతమయ్యారు. కర్రెగట్టు-లో పదుల కొద్ది మావోలు చనిపోయారు. ఇటీవల అగ్ర నేత నంబాల కేశవరావు కూడా హతమయ్యాడు. ఇలాంటి తరుణంలో ఛత్తీస్‌గఢ్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుక్మా జిల్లాలో పోలీసుల ఎదుట 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 10 మందిపై గతంలో రూ.38 లక్షల రివార్డు ఉంది. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ముందు మావోయిస్టులు లొంగిపోయారు. గత సోమవారం నారాయణపూర్‌లో 26 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ముగ్గురు తలలపై కలిపి రూ.4.5 లక్షల రివార్డు ఉంది. వీరిలో ఐదుగురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. వీరి తలపై ఒక్కొక్కరికి రూ. లక్ష రివార్డు ఉంది. ఒకప్పుడు వివిధ ప్రాంతీయ కమిటీ-ల్లో చురుకుగా పనిచేసిన ఈ మహిళలు.. సంవత్సరాల తరబడి కష్టాలు మరియు మావోయిస్టు భావజాలంపై పెరుగుతున్న భ్రమలు కారణంగా హింసాత్మక జీవితాన్ని విడిచిపెట్టాలనే కోరికను వ్యక్తం చేశారు. అధికారులు వారి నిర్ణయాన్ని స్వాగతించారు.

# అసత్య ప్రచారాల్లో ఆరితేరిన పాక్

## కువైట్ పర్యటనలో దులిపేసిన అసద్

**న్యూఢిల్లీ,మే27(సమయజ్యోతి):**

పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అందజేసిన చిత్రపటం బహుమతిపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కువైట్‌లో భారతీయ ప్రవాసులతో జరిగిన ఇంటరాక్షన్ కార్యక్రమంలో మాట్లాడిన ఓవైసీ, పాకిస్తాన్ చేస్తున్న అబద్ధ ప్రచారాన్ని ఉద్దేశిస్తూ, నకల్ కర్నేకే లియే అకల్ చాహియే' అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.2019లో చైనా సైన్యం నిర్వహించిన డ్రిల్‌కు చెందిన ఫోటోను ఇప్పుడు పాక్ సైన్యం 'ఆపరేషన్ బన్యాన్' విజయంగా చిత్రీకరించి ప్రధానికి బహుమతిగా ఇస్తున్నారంటే ఎంత దిగజారిపోయారో అర్థం అవుతుందని ఆయన మండిపడ్డారు. పాకిస్తాన్ చేస్తున్న అసత్య ప్రచారాలపై ప్రజలు నమ్మకం పెట్టకూడదని, అధికారిక భారత ప్రభుత్వ ప్రకటనలకే మద్దతు ఇవ్వాలంటూ ప్రవాస భారతీయులకు ఓవైసీ సూచించారు. భారత్ అంతర్జాతీయంగా శక్తిమంతమైన దేశంగా ఎదుగుతున్న వేళ, ఇలాంటి అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలన్న ప్రయత్నాలు ఎంత సిగ్గుచేటో అని విమర్శించారు. పాక్ తీరును ఆయన తీవ్రంగా ఎండగట్టారు.

# సినిమా హాళ్లలో రేట్లు దారికి రావాల్సిందే

## పవన్ కళ్యాణ్య వ్యాఖ్యలను స్వాగతించిన దిల్‌రాజు

**హైదరాబాద్,మే27(సమయజ్యోతి):**

సగటు సినిమా ప్రేక్షకులను థియేటర్లకు తీసుకురావడం అనే అంశం పై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలకు తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని దిల్ రాజు అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఆయన సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలను అందరికీ అందుబాటులోకి తేవాలన్న పవన్ అభిప్రాయం అభినందనీయం. దీనిని మనమందరం స్వాగతించి, కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని అన్నారు. అలాగే, థియేటర్ల నుంచి ఓటీ-టీ- ఎ÷-లాట్ ఫామ్ కి సినిమాలు త్వరగా వెళ్తుండటంతో ప్రేక్షకులు ఓటీటీ వైపు మొగ్గు చూపుతున్నారు. కాబట్టి, ఒక సినిమా ఎంత కాలానికి ఓటీటీకి వెళ్ళాలి అనే అంశంపై మనమందరం కలిసికట్టుగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం మనందరికీ ఉందని ఆయన సినీ వర్గాల వారిని అన్నారు. ప్రేక్షకుడికి వెండితెరపై సినిమా చూసే అనుభూతిని అర్థవంతంగా తెలియజేయడం మనందరి బాధ్యత, ప్రభుత్వాన్ని వ్యక్తిగతంగా కాకుండా ఫిలిం ఛాంబర్ ద్వారా మాత్రమే సంప్రదించాలనే సూచన పరిశ్రమకు శాశ్వత దిశ ఇస్తుంది. అందుకే తెలుగు చిత్ర పరిశ్రమ ప్రభుత్వాలతో కలసి ముందుకు సాగాలి. ఈ దిశగా ముఖ్యమైన తొలి అడుగులు వేసిన గౌరవనీయులు పవన్ కళ్యాణ్ కి నా ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆయన అన్నారు. థియేటర్లకు ప్రేక్షకులు రాకపోవడానికి మరో ముఖ్యమైన కారణం పైరసీ. మనమంతా కలిసికట్టుగా పైరసీపై పోరాడినప్పుడే, మన ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించగలగుతాము. అలాగే, ఆంధప్రదేశ్ ప్రభుత్వం సూచించిన అన్ని అంశాలపై తెలంగాణ ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపి, మన తెలుగు సినిమా అభివృద్ధికి నిర్మాతల మండలి కలిసికట్టు-గా తోడ్పడుతాం అంటూ దిల్ రాజు పేర్కొన్నారు.

# భట్టితో త్రీమెన్ కమిటీ భేటీ

## 29వ తేదీన సబ్ కమిటీ- సమావేశం

**హైదరాబాద్,మే27(సమయజ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముగ్గురు సీనియర్ ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది.) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో త్రిమెన్ కమిటీ- అధికారులు మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ- సీఎంకు వారు వివరించారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజాభవన్ లో డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్కకు త్రిమెన్ కమిటీ- అధికారులు వివరించారు. అయితే, ఈ నెల 29వ తేదీన సబ్ కమిటీ- సమావేశం నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఆ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అంశాలు, వాటి పరిష్కారానికి సంబంధించిన సమాచారాన్ని సబ్ కమిటీ- భేటీలో వివరించాలని అధికారుల కమిటీ-కి డిప్యూటీ- సీఎం సూచనలు చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు అంబరాన్ని అంటాలని చెప్పుకొచ్చారు. రాష్ట్ర కీర్తి ప్రతిబింబించేలా విజయోత్సవాలు నిర్వహించాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

# నేటి తరం యువతకు ఆదర్శం రమేష్ ఎమ్మెల్యే జీ ఎం ఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

కంటి చూపు లేకపోయినా అనుకున్న లక్ష్యాన్ని సాధించడమే ధ్యేయంగా మొక్కవోని దీక్షతో గ్రాడ్యుయేషన్ తో పాటు మూడు కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసిన దివ్యాంగుడు రమేష్ జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు పటాన్చెరు పట్టణానికి చెందిన రమేష్ తొమ్మిదవ తరగతి చదివే సమయంలో కంటి చూపు కోల్పోయాడు ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న లక్ష్యం నీరుగారిపోవడంతో తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనయ్యారు ఈ నేపథ్యంలో స్థానిక రైల్వే ఉద్యోగి మైత్రి క్రికెట్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి రమేష్ పరిస్థితిని తెలుసుకొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో వెన్నంటి నిలిచారు పదవ తరగతితో పాటు పటాన్చెరు పట్టణంలోని డాక్టర్ అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాలలో ఓపెన్ డిగ్రీ చదివేల ప్రోత్సహించి ఉత్తీర్ణత అయ్యేలా సహకరించారు రైల్వే డిపార్ట్మెంట్లోని అంద ఉద్యోగుల సహకారంతో వివిధ కంప్యూటర్ కోర్సులు పూర్తిచేసేలా కృషి చేశారు అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో దివ్యాంగుల కోటాలో ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు ప్రభుత్వ పెన్షన్ అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు రమేష్ తన ఉన్నతికి వెన్నంటి నిలుస్తూ సంపూర్ణ సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ జీవితంలో ఒక లక్ష్యం నిర్దేశించుకోవడం అంటే మనం సాధించాలనుకున్నది ఏమిటో స్పష్టంగా తెలుసుకోవడమని ఈ అంశంలో రమేష్ కంటి చూపు లేకపోయినా లక్ష్యాన్ని నిర్దేశించుకుని అకుంఠిత దీక్షతో పూర్తి చేశారని అభినందించారు రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించేలా శిక్షణ ఇప్పించడంతోపాటు తాత్కాలికంగా ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు రమేష్ విజయంలో శిక్షకుడిగా సహకారమందించిన మైత్రి క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డిని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభినందించారు



# ఐఆర్సీటిసి టూరిజం రెండు ప్యాకేజీలు డిఎస్జిపి కిషోర్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 నుండి జూలై 13 వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐఆర్సీటిసి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.

ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర ఎస్సీ జెడ్పిజి 44):లిఈ యాత్రలో (కాశీ)వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14న ప్రారంభమై 22 వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్, భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, పలాస, బరంపూర్, భువనేశ్వర్ మీదుగా వెళ్తుంది. ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర %-% ఎస్సీ జెడ్పిజి 43):లి ఉజ్జయిని (మహాకాళేశ్వర్ %-% ఓంకారేశ్వర్) %-% త్రయంబకేశ్వర్ - భీమశంకర్ %-% ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05న ప్రారంభమై 13 వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ?డ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది.లిసౌకర్యాలు:లి రైలు, బస్సు, హెూటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగా ఉచితం. ప్రతి రైలులో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సాకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలులో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు




9701360701,9281030712,9281495845,9281030749,9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు వెబ్సైట్ ని సంప్రదించాలని తెలిపారు.

# కాళేశ్వరం కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరు?

**హైదరాబాద్,మే27(సమయజ్యోతి):**

కాళేశ్వరం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జూన్ 5వ తేదీన పీసీ ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరు కావాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. గులాబీ బాస్ కి కాళేశ్వరం మిషన్ నోటీసులు ఇచ్చినప్పటికీ నుంచి పార్టీలో కమిషన్ ముందు హాజరు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది.. కానీ, చివరకు వచ్చే నెల 5న విచారణకు వెళ్లడానికి నిర్ణయం తీసుకున్నారు కేసీఆర్. మరోవైపు, జూన్ 6న ఈ-టె-ల రాజేందర్, చివరగా జూన్ 9వ తేదీన హరీష్ రావు హాజరవ్వాలని నోటీసుల్లో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా-టైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. అయితే, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈ-టె-ల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీ-సులు అందజేసింది.

# ఎసిబి పేరుతో బెదిరింపులు కఠిన చర్యలు తీసుకుంటామన్న డైరెక్టర్

**హైదరాబాద్,మే27(సమయజ్యోతి):**

అవినీతి నిరోధకశాఖ అధికారులమని ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ డైరెక్టర్ విజయ్ కుమార్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఈ మోసగాళ్లు ఎక్కువగా ప్రయత్నిస్తున్నారని తెలిసిందని ఏసీబీ డైరెక్టర్ తెలిపారు. ఇలాంటి మోసాలు తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఏసీబీ అధికారులు ఎవరూ కేసుల విషయంలో కానీ, ఇతర కారణాలతోనూ డబ్బులు డిమాండ్ చేయరని పేర్కొన్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలోని టేకులపల్లి పోలీస్స్టేషన్లో ఓ నకిలీ ఏసీబీ అధికారిపై కేసు నమోదైందని వెల్లడించారు. ఏసీబీ అధికారులుగా చెప్పుకొంటూ ఎవరైనా ఫోన్ చేస్తే ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే అప్రమత్తమై ఏసీబీ టోల్-ఫ్రీ నంబర్ 1064కు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డైరెక్టర్ హామీ ఇచ్చారు.

# గల్లంతయిన వారిలో ఏడు మృతదేహాలు లభ్యం

**కోనసీమ,మే27(సమయజ్యోతి):**

జిల్లాలోని ముమ్మిడివరం మండలం కనిమిలంక పంచాయతీ పరిధిలోని సలాదివారిపాలెంలో తీవ్ర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. శుభకార్యానికి వచ్చిన 11 మంది యువకులు చెరువులో స్నానం చేయడానికి వెళ్లిగా.. అందులో ఎనిమిది మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారి కోసం పోలీస్, ఫైర్, ఎన్డీఆర్ఎఫ్ బృందాల ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారిలో ఏడు మృతదేహాలు(÷ూ।÷ఎ। ఉ।శ ఇ÷ఎ।) లభ్యమయ్యాయి. రాజేశ్, మహేశ్, క్రాంతి, పాల్‌ల మృతదేహాలు చూసి కుటు-ంబసభ్యులు తీవ్రంగా రోధిస్తున్నారు. మిగితా వారి కోసం గాలింపు కొనసాగుతుంది. గల్లంతైన వారి వివరాలు.. కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌లుగా గుర్తించారు.

# యాదగిరిగుట్ట దర్శించుకున్న - ఎమ్మెల్యే జిఎంఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని మంగళవారం ఉదయం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నట్లు తెలిపారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయనకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు తెలిపారు స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు నియోజకవర్గంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు స్వామివారిని దర్శించుకున్నారు



# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఒక ఫంక్షన్ హాల్లో మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసు, కలెక్టర్ సందీప్ కుమార్ జా తో కలిసి 370 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.



# వైసిపి హయాంలో పారిశ్రామిక వేత్తలకు అవమానం మహానాడు వేదికగా మంత్రి టిజి భరత్ విమర్శలు

**కడప,మే27(సమయజ్యోతి):**

గత వైసీపీ హయాంలో పారిశ్రామిక వేత్తలను ఘోరంగా అవమానించారని ఏపీ మంత్రి టీజీ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో టెక్స్టైల్స్ పాలసీ ఇచ్చి గైడ్ లైన్స్ ఎందకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గైడ్‌లైన్స్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చామని అన్నారు. కడపలో జరుగుతున్న మహానాడులో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. గత ప్రభుత్వ విధానాలతో పారిశ్రామిక వేత్తలు ఎంత బాధపడ్డారో అందరికీ తెలుసునని చెప్పారు. ఏపీలో పెట్టు-బడులు పెట్టవద్దని ఫారెన్ కంపెనీలు ఏపీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాయని.. ఆ విధంగా గత వైసీపీ ప్రభుత్వ పాలన సాగిందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వాతంత్యం÷-ర వచ్చిందని కొందరు పారిశ్రామిక వేత్తలు తనతో చెప్పారని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలు వస్తే మనం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి స్వాగతిస్తున్నామని మంత్రి టీ-జీ భరత్ వెల్లడించారు. ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డుని వైసీపీ హయాంలో 10 మందికే పరిమితం చేశారని... 2014-19 టీ-డీపీ హయాంలో 60 మందితో పనిచేశామని గుర్తుచేశారు. నేడు దాదాపు 50 మంది పనిచేస్తున్నారని తెలిపారు. మన ప్రభుత్వ విధానాలు ప్రమోట్ చేయడంలో ఈ బోర్డు పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఇప్పుడు కూడా ఒక బోర్డు జపాన్‌లో పర్యటిస్తోందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కంపెనీలకు అన్ని పాలసీలు, గైడ్‌లైన్స్ తీసుకొచ్చామని ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు ఎప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెన్స్ గురించి చెబుతారని తెలిపారు మంత్రి టీ-జీ భరత్.

# నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ...నారాయణ పేట జిల్లా**

మండల కేంద్రంలోని రైతు వేదుకలు బుధవారం కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ పుష్పలత తెలిపారు. మండలంలోని 48 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మీదుగా పంపించేయనున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు ఉదయం 10 గంటలకు రావాలని కోరారు.



# డిజిటల్ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 500 సేవలు

## పారిశ్రామిక వేత్తలకు అవగాహన కల్పించాలి: కలెక్టర్

**విజయవాడ,మే27(సమయజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం యాప్ ఆధారిత డిజిటల్ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు 500కు పైగా సేవలు అందిస్తోందని, ఇందులో అందుబాటులో ని పారిశ్రామిక సేవలపై పారిశ్రామికవేత్తలు, పారిశ్రామిక సంఘాలకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ- (డీఐఈపీసీ) సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఈ సమావేశంలో పారిశ్రామిక విధానాల కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, పారిశ్రామిక అనుమతులు తదితరాలపై చర్చించారు. ఏప్రిల్ 1 నుంచి మే 26 వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పారిశ్రామిక అనుమతులకు సంబంధించి 824 దరఖాస్తులు స్వీకరించగా, ఇప్పటికే 762 దరఖాస్తులు ఆమోదం పొందాయని పరిశ్రమల శాఖ అధికారులు వివరించగా.. మిగిలిన దరఖాస్తులను కూడా నిర్దేశ గడువుకు ముందే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం,అందించే ప్రోత్సాహకాలపై స్క్రుటినీ కమిటీ- సమావేశాలు నిర్వహించగా 90 క్లెయిమ్‌లకు రూ. 4.13 కోట్లు మేర ప్రతిపాదనలు పంపగా.. వీటిపై తాజాగా చర్చించి డీఐఈపీసీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేగవంతమైన పారిశ్రామిక వృద్ధి లక్ష్యంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కొత్త పారిశ్రామిక అభివృద్ధి విధానం 4.0.. పారిశ్రామిక రంగం అపార అభివృద్ధికి చోదక శక్తిగా ఉందని, పరిశ్రమల ఏర్పాటు-కు అందుబాటు-లో ఉన్న వనరులపై ఔత్సాహికులకు అవగాహన కల్పించాలన్నారు. పారిశ్రామిక అనుమతులకు సంబంధించిన దరఖాస్తులను నిర్దేశ గడువు (ఎస్ఎల్ఏ)కు ముందే పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. అదేవిధంగా ఏపీఐఐసీ నుంచి 13 రకాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్‌తో అనుసంధానినంచడం జరిగిందని.. వీటిపై పారిశ్రామిక వర్గాలకు అవగాహన కల్పించాలన్నారు.

# అధికారిక కార్యక్రమంగా ఎన్టీఆర్ జయంతి

## ఉత్తర్వులు జారీచేసిన ఎపి ప్రభుత్వం

**అమరావతి,మే27(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. అధికారికంగా ఎన్టీఆర్ జయంతి వేడుకులను జరపాలని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. ఇక నుండి ప్రతీ సంవత్సరం మే 28 తేదీన ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది ఏపీ ప్రభుత్వం... అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ప్రతి సంవత్సరం మే 28వ తేదీన ఈ వేడుకలు నిర్వహించాలని చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు.. సచివాలయంలోని అన్ని విభాగాలు, అన్ని విభాగాధిపతులు, రాష్ట్రంలోని అన్ని కలెక్టర్లు, జిల్లా మేజిస్ట్రేట్లు- అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొంది ప్రభుత్వం.. ఓవైపు కడప వేదికగా టీ-డీపీ మహానాడు జరుగుతోంది.. ఈ పసుపు పండగ వేదికగా ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నారు.. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు జరగనున్నాయి.. ఇక, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించే విషయం విదితమే..

# ఎన్టీఆర్ ఓ రాజకీయ సంచలనం

## భారత రాజకీయాల్లో చెరగని ముద్ర

## ఎన్టీఆర్ చరిత్ర భవిష్యత్ తరాలకు ఆదర్శం

**విజయవాడ,మే27(సమయజ్యోతి):**

భారత రాజకీయాల్లో చిరస్మరణీయమైన పాత్ర పోషించిన దురంధురడు దివంగత నందమూరి తరాకరామావు. ఉమ్మడి ఎపిలో రాజీయ పార్టీ పెట్టి అద్భుతమైన పాలనతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అజరామరుడు ఎన్టీఆర్. ఆయన ఓ వ్యక్తి కాదు శక్తి.. ఆయన ఓ సాహస శక్తి. ఆయనొక సంచలనం, తెలుగువాడి విశ్వరూపం. ఆయన ఆత్మగౌరవ నినాదం తెలుగుజాతి గుండెల్లో నేటికీ మారుమోగుతూనే ఉంది. మనం ఎక్కడ పుట్టాం, ఎలా పుట్టామన్నది ముఖ్యం కాదు. ఆ ప్రాంతానికి, ఆ జాతికి ఏం చేశాం, వారిలో ఎంత స్పూర్తిని నింపామన్నది ముఖ్యం. అలాంటి కారణ జన్ముడు, యుగపురుషుడు ఎన్టీఆర్. జీవితాంతం అలానే నడిచి, నడిపించి రాజకీయాలను కొత్త మలుపు తిప్పిన అపర మేధావి. ఎన్టీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది జనహితమే... అదో సంచలనం. ఐదు దశాబ్దాలు సినీ, రాజకీయ, సామాజిక రంగాల్లో తెలుగువారి ఆశలను, ఆశయాలను బాగా ప్రభావితం చేశారు. రాజకీయ, సినీరంగంపైనే కాదు.. యావత్ తెలుగు నేలపై ఎన్టీఆర్ పేరు చెరగని సంతకం అని చెప్పక తప్పదు. ఆయన రాజకీయంగా వేసిన ప్రతి అడుగూ ఓ సంచనలమే. పేదలకు పట్టెడన్నం పెట్టాలని తీసుకున్న నిర్ణయమే కిలో రెండు రూపాయల బియ్యం. అయితే ఎంతగా ఆయన పేదల కోసం పనిచేశారో..అంతగా సొంత మనుషుల చేతిలో దగాపడ్డారు. అల్లుడు చంద్రబాబే ఆయనకు వెన్నుపోటు పొడిచారు. అధికారాన్ని లాగేసుకున్నారు. అందుకు ఆయన తనయులను పావులుగా వాడుకున్నారు. దానికి అధికార మార్పిడి అన్న ముసుగేశారు. ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం చేసే నాటికి రాష్ట్రంలో రాజకీయ శూన్యత, అస్థిరత్వం నెలకొని ఉన్నాయి. తెలుగు జాతికి, భాషకు గుర్తింపు లేకుండా పోయింది. ఆనాటి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు ఏడాదికి నలుగురు ముఖ్యమంత్రులను మారుస్తూ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని హస్తినాపురంలో అణాపైసలకు అమ్మకానికి పెట్టారు. ఆ నేపథ్యంలో 1982 మార్చి 29న న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పార్టీని ప్రకటించారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. 9 నెలల పాటు అవిశ్రాంతంగా పల్లెలు, పట్టణాలు, నగరాలు కలియ తిరిగారు. జనం మైళ్లకు మైళ్లు నడుచుకుంటూ ఆ యుగపురుషుడిని ఒక్కసారి చూడాలని, ఆయన ప్రసంగం వినాలని అధిక సంఖ్యలో హాజరయ్యేవారు. సామాజిక న్యాయాన్ని, సంక్షేమ రాజ్యాన్ని ఉద్బోధించి ఉగ్రూతలూగిస్తూ వారిలో ఆవేశం రగిల్చారు. నేడు దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నిటికీ ఎన్టీఆరే ఆద్యుడు. 'తెలుగుదేశం పిలుస్తోంది.. రా! కదలి రా!' అంటూ నినదించారు. చైతన్యరథమే వేదికగా జన సముద్రాలను తన ప్రసంగాలతో ఉప్పొంగిస్తూ ఊరడించేవారు. 'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా' అని పిలుస్తూ ప్రజలను ఉత్సాహపరిచేవారు. తాను అధికారంలోకి రాగానే సంక్షేమ రాజ్యం స్థాపిస్తానని వాగ్దానం చేసి మాట నిలుపుకున్నారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లంటూ' నినదించారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఉద్దండులు, మరోవైపు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని అతి సామాన్య యువత ఎన్టీఆర్ తరపున ఎన్నికల రణరంగంలో నిలిచారు. ఆయన చేసిన ఈ సాహసం రాజకీయ రంగాన్ని ఒక



కుదుపు కుదిపింది. 125 మంది పట్టభద్రులు, 28 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 20 మంది డాక్టర్లు, 8 మంది ఇంజనీర్లు, 47 మంది లాయర్లను తన అభ్యర్థులుగా రంగంలోకి దించారు. అభ్యర్థుల సగటు వయసు కూడా 47 సంవత్సరాల లోపే. తన సైన్యంలో యువరక్తానికి, విద్యావంతులకు, మహిళలకు, వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేశారు. 294 స్థానాలున్న అసెంబ్లీలో 202 స్థానాల్లో తెలుగుదేశం విజయఢంకా మోగించింది. కేవలం 9 నెలల్లోనే పార్టీని స్థాపించి, అధికారం చేపట్టి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులకెక్కారు. ఆనాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా ఎన్టీఆర్‌ను గద్దెదించింది. దీంతో యావత్ దేశం స్పందించింది. దేశవ్యాప్తంగా ప్రజల నిరసనల హోరులో ఢిల్లీ పీఠం దద్దరిల్లింది. ఎన్టీఆర్ నెలరోజుల్లోనే తిరిగి ముఖ్యమంత్రై అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. తరతరాలుగా గ్రామాల్లో పెత్తనం చెలాయిస్తూ ప్రజలను పీడిస్తున్న మున్సబు, కరణాలు, పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేశారు. పాలనా వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడానికి మండల వ్యవస్థకు దేశంలోనే తొలిసారి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లను కల్పించారు. మహిళల కోసం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 20శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుంది. రూ.50కే హార్స్ పవర్ విద్యుత్, వృద్ధాప్య పెన్షన్, తెలుగుగంగ స్థాపన.. రూ.2కే కిలో బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం లాంటి అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు ఆయన తీసుకున్నారు. జాతీయస్థాయిలో ప్రాంతీయ పార్టీలను ఒకతాటిపైకి తెచ్చి కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. దానికి ఎన్టీఆర్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్ర పుటల్లో, జన హృదయాల్లో ఆయన చిరస్మరణీయుడుగా ఉంటారు.

# కడపలో అట్టహాసంగా టిడిపి మహానాడు

## జెండా ఆవిష్కరించి ప్రారంభించిన చంద్రబాబు

## తెలుగుదేశం జెండా..జాతికి అండ అన్న అచ్చన్నాయుడు

**కడప,మే27(సమయజ్యోతి):**

అధికారం చేపట్టిన తొలి ఏడాదిలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కడపలో అట్టహాసంగగా ప్రారంభమైంది. కడప అంతటా పసుపుమయమయ్యింది. మూడురోజుల పాటు జరిగే మహానాడుకు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేశ్‌తో పాటు, మంత్రులు అచ్చెన్నాయుడు, కేశవ్, అనిత తదితర నేతలుమాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. చంద్రబాబు ఫొటో ప్రదర్శన, రక్తదాన శిబిరాల్ని ప్రారంభించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి , పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జెండా.. తెలుగు జాతికి అండ అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికపై మంత్రి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకు తెలుగు దండు కదం తొక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక మహానాడు ఈసారి కడపలో ఘనంగా జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. వైసీపీ భూస్థాపితం అయిపోయిన పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. మద్యం, ఇసుక, మైనింగ్ కుంభకోణాలతో జగన్ అండ్ కో టీ-మ్ ప్రజా సంపద దోచుకుందని ఆరోపించారు. వస్తున్నా మీ కోసం అని నాడు చంద్రబాబు భరోసా ఇచ్చారని.. యువగళం పేరుతో తెలుగు ప్రజలకు నారా లోకేష్ అండగా నిలిచారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అలుపెరగని శ్రామికుడు సీఎం చంద్రబాబు అని ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా నిలబడి పోరాడారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటే ఉన్నతస్థాయికి వెళ్లొచ్చని చెప్పారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. యువగళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు,



లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని పల్లా శ్రీనివాస్ వెల్లడించారు. వైసీపీ పాలనలో పార్టీ అధ్యక్షుడి నుంచి కార్యకర్త వరకు అనేక ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. వైసీపీ మాదిరిగా గాలికి పుట్టిన పార్టీ కాదని, తమది బడుగు, బలహీనవర్గాల నుంచి పుట్టిన పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలన్నా ఎవరికీ సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న టీడీపీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, ప్రభుత్వం ఏర్పాటుతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కనబరుస్తున్నారని తెలిపారు.అధికారం ఉన్నా.. లేకున్నా.. ప్రజల కోసమే టీడీపీ రాజకీయం చేస్తున్నదన్నారు.

## మహానాడులో టిడిపికి విరాళాల వెల్లువ

### 17కోట్లు విరాళంగా వచ్చినట్లు ప్రకటన

**కడప,మే27(సమయజ్యోతి):**

మహానాడు వేదికగా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు టీడీపీకి విరాళాల వర్షం కురిసింది.. కేవలం రెండు గంటల వ్యవధిలోనే 17 కోట్లకు పైగా విరాళాలు వచ్చినట్టు టీడీపీ ప్రకటించింది.. పార్టీ తరపున సేకరించిన విరాళాలు పార్టీ కోసమే కాకుండా, పేదలు, పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఖర్చు చేస్తామని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు .. టీడీపీకి విరాళాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు పిలుపునివ్వగా.. రెండు గంటల వ్యవధిలేనే భారీగా విరాళాలు ఇచ్చారు టీ-డీపీ నేతలు, కార్యకర్తలు.. పార్టీలో డబ్బున్న నేతలు కార్యకర్తల సంక్షేమానికి విరాళాలు ఇవ్వాలి కోరారు సీఎం చంద్రబాబు.. అయితే, పార్టీ బ్యాంకు ఖాతాను ప్రకటించిన వెంటనే 17 కోట్ల రూపాయల విరాళాలు వచ్చాయని ప్రకటించారు.. పార్టీకి విరాళాలు ఇచ్చిన దాతలు అందరికీ అభినందనలు.. ఆన్‌లైన్‌లో కూడా పార్టీకి విరాళాలు అందించవచ్చు.. అన్నారు చంద్రబాబు.. మహానాడు ఎప్పుడు నిర్వహించినా హుండీ ఏర్పాటు- చేసి.. సేకరించిన విరాళాలు పేదల కోసం ఖర్చు పెట్టడం ఆనవాయితీగా వస్తోంది.. మహానాడు తొలిరోజు ప్రకటన చేయగానే స్పందించి రూ.17 కోట్లకు పైగా విరాళాలు అందించిన టీడీపీ నేతలు, అభిమానులు అందరికీ అభినందనలు తెలియజేశారు

## భారత నాణ్యతా ప్రమాణాలు భేష్

### ఇండియన్ స్టాండర్డ్ గవర్నింగ్ కౌన్సిల్‌లో నాదెండ్ల

**న్యూఢిల్లీ,మే27(సమయజ్యోతి):**

నాణ్యతా ప్రమాణాల విషయంలో భారత్ అగ్రభాగానుందని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. భారత ప్రమాణాలు ఇప్పుడు ప్రపంచ ప్రామాణికంగా మారుతున్నాయని నాదెండ్ల మనోహర్ అన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. త్వరలో బులియన్ హాల్ మార్కింగ్ ప్రారంభిస్తామని, వెండి ఆభరణాలపై హాల్ మార్కింగ్ కోసం విధాన ప్రకటన చేస్తామని కేంద్రమంత్రి తెలిపారని నాదెండ్ల మనోహర్ చెప్పారు. భారత దేశంలో ప్రమాణాల పరిరక్షణ, నాణ్యత నియంత్రణ, వినియోగదారుల న్యాయ హక్కుల పరిరక్షణలో బీఐఎస్ పాత్ర స్పష్టంగా ప్రతిబింబిస్తోందన్నారు.2014-15లో భారత్‌లో కేవలం 2,000 స్టాండర్డ్స్ మాత్రమే ఉన్నాయని.. 2025 నాటికి ఆ సంఖ్య 23,000లకు చేరిందన్నారు. ప్రమాణీకరణ సంఖ్యను 55వేలకు పెంచడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారత్ తయారు చేసిన స్టాండర్డ్స్ 95 శాతం హార్మొనైజ్డ్‌గా గుర్తింపు పొందాయని, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సమన్వయం చేశారని వివరించారు. హాల్ మార్కింగ్ విషయంలో గణనీయమమైన అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 371 జిల్లాల్లో బంగారం హాల్ మార్కింగ్ అమలులో ఉందన్నారు.

# పేదలకు అండగా నిలిచింది తెలుగుదేశమే

### తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ టిడిపి

### భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదించిన లోకేశ్

**కడప,మే27(సమయజ్యోతి):**

పేదలకు కడుపు నిండా భోజనం పెట్టిన పార్టీ తెలుగుదేశం అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. కడపలో నిర్వహించిన మహానాడులో ఆయన మాట్లాడారు. తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ తెదేపా అని అన్నారు. మనకు ప్రతిపక్షం కొత్తకాదు.. అధికారం కొత్త కాదు. భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నా. అవి 1. తెలుగుజాతి విశ్వఖ్యాతి, 2. యువగళం, 3. స్త్రీశక్తి, 4. పేదల సేవల్లో సోషల్ రీఇంజినీరింగ్, 5. అన్నదాతకు అండగా, 6. కార్యకర్తలే అధినేత. అన్ని రంగాల్లో మన తెలుగువారు ప్రపంచంలోనే ముందుండాలి. పని చేసేవారిని ప్రోత్సహిస్తాం.ఎత్తిన పసుపు జెండా దించకుండా కార్యకర్తలు పార్టీకి కాపలా కాశారు. అందుకు ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నానని అన్నారు. . ఎన్టీఆర్.. పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిది. తెలుగు వాళ్లు ఎక్కడ ఇబ్బంది పడినా స్పందించేది మన పార్టీనే. ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు ఎప్పటికప్పుడు నేతలు, కార్యకర్తలు కష్టపడాల్సిందే. ప్రణాళికలు సిద్ధం చేసి.. మహానాడులో చర్చించి నిర్ణయాలు తీసుకుందాం. తెలుగువారి ఆత్మగౌరవం పార్టీ సిద్ధాంతం అని లోకేశ్ తెలిపారు. పేదరికం లేని సమాజం టీడీపీ లక్ష్యం అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో కూడా మార్పు రావాలని, మహానాడు వేదికగా మరో 40 సంవత్సరాలు పార్టీ నడపడానికి కావలసిన అంశాలపై చర్చించాలన్నారు. 58 మంది మొదటిసారిగా గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారు. గత ప్రభుత్వంలో అసెంబ్లీ సాక్షిగా తల్లులను అవమానించారు. సొంత తల్లి చెల్లిని మెడపెట్టి గెంటేశారు. అర్థమైందా రాజా అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. టీడీపీకి ప్రతిపక్షం కొత్తకాదు.. అధికారం కొత్తకాదు' అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నా అని మంత్రి తెలిపారు.



## మహానాడు పేరు అంటేనే తెలుగుదేశం

### ఈ వేడుక విజయవంతం కావాలి

### ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్

**అమరావతి,మే27(సమయజ్యోతి):**

తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు ఒక చారిత్రక రాజకీయ వేడుక అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. మహానాడు... ఈ పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది 'తెలుగుదేశం' పార్టీనే అని.. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడి పోయిందని ప్రతి ఏటా జరిగే మహానాడు వేడుక అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. రాయలసీమ గడ్డపై... కడపలో అంగరంగ వైభవంగా జరిగే మహానాడు చారిత్రక రాజకీయ పండుగ అని వెల్లడించారు. ఈ శుభవేళ తన పక్షాన, జనసేన పార్టీ పక్షాన తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌లకి పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలు అందిస్తున్న పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులకు శుభాభినందనలు తెలిపారు. ప్రజాసేవ, ప్రజా ప్రయోజనమే పరమావధిగా జరుగుతున్న ఈ మూడు రోజుల వేడుకలో చర్చించనున్న ఆరు అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయని కొనియాడారు. కార్యకర్తే అధినేత, యువగళం, స్త్రీ శక్తి, సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాతకు అండ వంటి అంశాలపై ఈ మహానాడులో చర్చించి అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయమని ప్రశంసించారు. పసుపు వర్ణంతో ముస్తాబైన మహానాడు ప్రాంగణం శోభాయమానంగా కనువిందు చేస్తోందని అన్నారు. ఈ వేడుక విజయవంతంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



# ఆర్సీబీకి అత్యంత కీలకం

65 రోజులుగా జరుగుతున్న ఐపీఎల్ 2025 చివరి దశలో ఇవాళ చివరి మ్యాచ్ లక్నో వేదికగా జరగనుంది. ఆర్సీబీ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ ఆర్సీబీకు అత్యంత కీలకంగా మారింది. ఇప్పటికే ప్లే ఆఫ్‌కు చేరినప్పటికీ ఇవాళ గెలిస్తే టాప్ 2 లో చేరుతుంది. ప్రయోజనం పొందుతుంది. టాప్ 2లో చేరేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, విజయంతో సీజన్ ముగించేందుకు లక్నో సూపర్ జెయింట్స్ ఇవాళ తలపడనున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18లో ప్లే ఆఫ్ నాలుగు జట్లు ఎప్పుడో ఖరారైనా ఇవాళ్టి మ్యాచ్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. ఎందుకంటే ప్లే ఆఫ్‌లోని నాలుగు జట్లలో ఒకటైన ఆర్సీబీ టాప్ 2లో నిలిచేందుకు ఇదే చివరి అవకాశం. ప్రస్తుతం ఆర్సీబీ మూడో స్థానంలో ఉండగా ముంబై ఇండియన్స్ నాలుగో స్థానంలో ఉంది. 13 మ్యాచ్‌లు ఆడి 17 పాయింట్లతో ఉన్న ఆర్సీబీ చివరి మ్యాచ్ లక్నో సూపర్ జెయింట్స్‌పై గెలిస్తే 19 పాయింట్లతో గుజరాత్ టైటాన్స్‌ను వెనక్కి నెట్టి టాప్ 2లో చేరుతుంది. టాప్ 2లో చేరిన జట్లకు ప్రయోజనాలు ఉన్నాయి. క్వాలిఫయర్ 1 లో గెలిస్తే నేరుగా ఫైనల్ చేరుతుంది. ఒకవేళ ఓడినా వెనక్కి వెళ్లదు. ఫైనల్ చేరేందుకు మరో అవకాశం ఉంటుంది. అందుకే టాప్ 2 అనేది ఐపీఎల్‌లో చాలా కీలకం. ప్రస్తుతం టాప్ 2లో పంజాబ్ కింగ్ లెవెన్, గుజరాత్ టైటాన్స్ ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ లెవెన్ 19 పాయింట్లతో అగ్రస్థానం కైవసం చేసుకుంది. ముంబైని తన చివరి మ్యాచ్‌లో ఓడించడం ద్వారా అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. ఇక గుజరాత్ టైటాన్స్ 18 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు ఆర్సీబీ విజయం సాధిస్తే 19 పాయింట్లతో రెండో స్థానాన్ని ఆక్రమిస్తుంది. గుజరాత్ మూడో స్థానానికి పడిపోతుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో ఓపెనర్లు ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ నిలబడితే చాలు ఇక మ్యాచ్ ఆర్సీబీ చేతికి వచ్చినట్టే. అదే సమయంలో మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు రజత్ పాటిదార్, జితేష్ శర్మ, షెఫర్డ్, కృనాల్ పాండ్యా, టీమ్ డేవిడ్‌లు రాణించాల్సిన అవసరం ఉంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్‌కు సొంత గడ్డపై జరుగుతున్న మ్యాచ్ కావడంతో కాస్త బలం ఉంటుంది. చివరి మ్యాచ్ కావడంతో విజయంతో సీజన్ ముగించాలనే ఆలోచనతో ఉంది. లక్నో పిచ్ బ్యాటింగ్ అనుకూలమైంది. ఇక్కడ జరిగిన మూడు మ్యాచ్‌లలో 200 దాటి స్కోరు నమోదైంది. టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకోవచ్చు. ఎలాంటి వర్షసూచన లేదు.



# టీమిండియా కెప్టెన్‌గా అయ్యరే సరైనోడు!



శ్రేయస్ అయ్యర్.. గత 6 ఐపీఎల్ సీజన్లలో నాలుగు సార్లు కెప్టెన్సీ చేస్తే అందులో మూడు సార్లు మూడు వేర్వేరు జట్లను టాప్-2లో నిలబెట్టాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మూడు జట్లను క్వాలిఫయర్-1కు చేర్చిన తొలి కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన టీమ్ మ్యాచ్ గెలవాలనే కోరిక కన్నా చరిత్ర సృష్టించాలనే బాధ్యత తీసుకున్నాడు. 11 ఏళ్లుగా ప్లే ఆఫ్స్ అంటే తెలియని పంజాబ్ కింగ్స్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాడు. ఇది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్).. ఇండియన్ ప్లేయర్లు షైన్ అయితేనే లీగ్‌లో అసలైన విజయం దక్కుతుందని అనుకున్నాడు. ప్రతీ జట్టులో ఒకరో ఇద్దరో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లు ఉంటారు. కానీ పంజాబ్ కింగ్స్.. ఆరుగురు అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లతో ఆడుతూ టాప్ పోజిషన్‌కు వచ్చింది. ఇంతమంది యంగ్‌స్టార్స్‌ను స్టార్స్‌గా మార్చిన శ్రేయస్ అయ్యర్, పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్‌కు హ్యాట్సాఫ్.%జ%గతంలో రోహిత్ శర్మ ఐపీఎల్ సక్సెస్‌ను పరిగణలోకి తీసుకున్న బీసీసీఐ.. శ్రేయస్ అయ్యర్ విషయంలో ఎందుకు వివక్ష చూపుతుందని ప్రశ్నిస్తున్నారు. కెప్టెన్సీ దేవుడెరుగు.. సూపర్ ఫామ్‌లో ఉన్న శ్రేయస్ అయ్యర్‌కు భారత టెస్ట్ జట్టులో చోటు లేకపోవడం ఏంటో? తమకు అర్థం కావడం లేదని మండిపడుతున్నారు. శ్రేయస్ అయ్యర్ కంటే మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లు ఎవరని ప్రశ్నిస్తున్నారు. శ్రేయస్ అయ్యర్ గనుక పంజాబ్ కింగ్స్‌కు ఐపీఎల్ టైటిల్ అందిస్తే.. అతన్ని టీమిండియా తదుపరి కెప్టెన్ చేయాలనే డిమాండ్ మరింత గట్టిగా వినిపించనుంది.



## శ్రేయస్ అయ్యర్ సరికొత్త చరిత్ర

### ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో పంజాబ్

కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అరుదైన ఆటగాడిగా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో మూడు జట్లను ప్లే ఆఫ్స్ క్వాలిఫయర్-1కు చేర్చిన ఏకైక కెప్టెన్‌గా అయ్యర్ రికార్డ్ క్రియేట్ చేశాడు. 5 సార్లు చాంపియన్స్ ముంబై ఇండియన్స్ పై సోమవారం రాత్రి జరిగిన కీలక మ్యాచ్ లో విజయంతో పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్ టాప్-2 పొజిషన్ ఫిక్స్ చేసుకుంది. దాంతో క్వాలిఫయర్-1కు శ్రేయస్ అయ్యర్ సేన అర్హత సాధించినట్లు అయింది. పంజాబ్ టీమ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సరికొత్త రికార్డు సృష్టించాడు. ఇదివరకే ఐపీఎల్ చరిత్రలో మూడు వేర్వేరు జట్లను ప్లేఆఫ్స్ చేర్చిన తొలి కెప్టెన్‌గా అయ్యర్ నిలిచాడు. తాజాగా ముంబైపై విజయంతో %ఖూా% చరిత్రలో 3 వేర్వేరు జట్లను క్వాలిఫయర్-1కు చేర్చిన ఏకైక కెప్టెన్ గా అయ్యర్ చరిత్ర లిఖించాడు. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును, 2024లో కేకేఆర్‌ను, ఐపీఎల్ 2025లో పంజాబ్ (%ాదీఖూ%) కెప్టెన్‌గా ఆ జట్లను ప్లే ఆఫ్స్ చేర్చడంతో పాటు క్వాలిఫయర్1కు అర్హత సాధించేలా చేసిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని పంజాబ్ కింగ్స్ జట్టు ఇదివరకే %ఖూా% 2025 ప్లేఆఫ్స్ చేరుకుంది. గత సంవత్సరం కోల్‌కతా నైట్ రైడర్స్ (%ఖఖ=%) ని చాంపియన్ గా నిలిపాడు అయ్యర్. అనూహ్యంగా ఆ జట్టు రిలీజ్ చేయ్యడంతో వేలంలో పంజాబ్ కింగ్స్ అతడ్ని తీసుకుంది. వారి నిర్ణయం సరైనదేనని అయ్యర్ ఇదివరకే నిరూపించాడు. పదేళ్ల తరువాత తొలిసారి పంజాబ్ జట్టును ప్లే ఆఫ్స్ చేర్చిన అయ్యర్.. 11 ఏళ్ల తరువాత తొలిసారి క్వాలిఫయర్ 1కు సైతం పంజాబ్ ను చేర్చాడు. దాంతో ఈసారి ఎలాగైన తమ తొలి టైటిల్ గెలవాలని పంజాబ్ భావిస్తోంది. జట్టు అత్యుత్తమ ప్రదర్శన, కెప్టెన్ అయ్యర్ నాయకత్వంపై పంజాబ్ కింగ్స్ యజమాని ప్రీతి జింటా చాలా సంతోషంగా ఉన్నారు. గతంలో మేం గెలిచే మ్యాచ్‌లను సైతం ఓడిపోయేవాళ్లం. ఇప్పుడు ఓడిపోతాం అనుకున్న మ్యాచ్‌లను సైతం నెగ్గుతున్నామని చెప్పారంటే పరిస్థితి ఎలా మారిందో అర్థం చేసుకోవచ్చు. జైపూర్ వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. సూర్య కుమార్ యాదవ్ మరో హాఫ్ సెంచరీ (39 బంతుల్లో 57 పరుగులు, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, మార్కో యన్సెన్, విజయ్ కుమార్ వైశాఖ్ కు 2 వికెట్లు చొప్పున తీశారు. అనంతరం ఛేజింగ్ లో పంజాబ్ అద్భుత ప్రదర్శన చసింది. దాంతో మరో 9 బంతులు మిగిలుండగానే విజయాన్ని అందుకుంది. 18.3 ఓవర్లలో 3 వికెట్లకు 187 పరుగులు చేసి విక్టరీ సాధించిన పంజాబ్ క్వాలిఫయర్ 1కు అర్హత సాధించింది. స్టార్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్ (42 బంతుల్లో 73 పరుగులు, 9 ఫోర్లు, 3 సిక్సర్లు), మరో ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (35 బంతుల్లో 62 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధ సెంచరీతో పంజాబ్ విజయంలో కీలకపాత్ర పోషించారు. చివర్లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ( 26 నాటౌట్) జట్టుకు ఫినిషింగ్ ఇచ్చాడు.

# సచిన్ రికార్డును బ్రేక్ చేసిన సూర్య



ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్య కుమార్ యాదవ్ తమ ఫ్రాంచైజీ తరపున ఒక అత్యద్భుత రికార్డును నమోదు చేశాడు. 18 ఏళ్ల లీగ్ చరిత్రలో ముంబై తరపున ఒక సీజన్ లో అత్యధిక పరుగులు సాధించిన ప్లేయర్ గా నిలిచాడు. దీంతో 15 ఏళ్ల కిందట మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన రికార్డును తను తిరగరాశాడు. 2010 సీజన్లో తను 5 ఫిఫ్టీలతో 618 పరుగులు సాధించాడు. గత 15 ఏళ్లుగా ఈ రికార్డును ఎవరూ బ్రేక్ చేయలేకపోయారు. కానీ ఈ సీజన్ లో అద్భుతమైన ఫామ్ లో ఉన్న సూర్య.. సునాయసంగా ఈ రికార్డును బద్దలు కొట్టాడు. సోమవారం పంజాబ్ కింగ్స్ తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్ లో అర్ధ సెంచరీ చేసిన సూర్య.. ఈ సీజన్ లో 14 మ్యాచ్ లు ఆడి 640 పరుగులు సాధించాడు. అతని స్ట్రైక్ రేట్ 168.54 కావడం విశేషం. అలాగే తన ఐపీఎల్ కెరీర్ లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం. 2023లో ముంబై తరపున 605 పరుగులు సాధించి, సచిన్ రికార్డును త్రుటిలో కోల్పోయాడు. ముంబై ఇప్పటికే నాకౌట్ చేరడంతో సూర్య ముందట మరో రికార్డు ఊరిస్తూ ఉంది. ఐపీఎల్ చరిత్రలో 700 పరుగులు చేసిన మూడో భారత ప్లేయర్ గా నిలవాలని ఉవ్విళ్లూరుతున్నాడు. గతంలో విరాట్ కోహ్లీ రెండుసార్లు (2016, 2024), శుభమాన్ గిల్ (2022)లో మార్కును చేరుకున్నారు. ప్లే ఆఫ్ లో మరో 60 పరుగులు సాధిస్తే, ఈ మార్కును సూర్య చేరుకుంటాడు. ఇది జరగాలని ముంబై అభిమానులు కోరుకుంటున్నారు. ఇక గత సీజన్ లో అట్టడుగున నిలిచిన ముంబై.. ఈ సీజన్ లో అద్భుతంగా పుంజుకుని, ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్ లో సూర్య పొట్టి ఫార్మాట్ లో ప్రపంచ రికార్డును నమోదు చేశాడు.

# రికీ పాంటింగ్ వల్లే ఈ విజయం

## పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్

పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ వల్లే తమ జట్టు క్వాలిఫయర్-1కు అర్హత సాధించిందని ఆ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. కెప్టెన్‌గా పాంటింగ్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాడని, తెరవెనుక ఉండి తనను నడిపించాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ క్వాలిఫయర్-1కు అర్హత సాధించిన విషయం తెలిసిందే. సోమవారం జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో పటిష్టమైన ముంబై ఇండియన్స్‌ను 7 వికెట్లతో చిత్తు చేసిన పంజాబ్ కింగ్స్.. పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. రికీ పాంటింగ్‌తో పాటు తమ ఆటగాళ్లపై ప్రశంసల జల్లు కురిపించాడు. ‘జట్టులోని ప్రతి ఒక్కరూ సరైన సమయంలో పుంజుకున్నారు. తొలి మ్యాచ్ నుంచే పరిస్థితులు ఎలా ఉన్నా గెలవాలనే కసితో ఆడాం. మేము కష్టాల్లో ఉన్నప్పుడు ఆటగాళ్లు ముందుకు వచ్చి బాధ్యత తీసుకున్నారు. సపోర్ట్ స్టాఫ్‌తో పాటు మేనేజ్‌మెంట్‌కు అభినందనలు. ఆటగాళ్లను రికీ పాంటింగ్ అద్భుతంగా చూసుకున్నాడు. ఆరంభంలోనే విజయాలు దక్కడంతో ఆటగాళ్లపై నమ్మకం ఏర్పడింది. జట్టులోని ప్రతీ ఆటగాడితో మాట్లాడాను. కెప్టెన్‌గా ఆటగాళ్లతో మంచి సంబంధం ఉండాలి. డ్రెస్సింగ్ రూమ్‌లో మంచి వాతావరణం ఉంది. ఆరుగురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లతో మేం విజయాలు సాధించాం. ముఖ్యంగా ప్రియాన్ష్ ఆర్య అద్భుతమైన ఆరంభాలు అందించాడు.కుర్రాళ్లంతా ఫియర్‌లెస్‌గా ఉన్నారు. నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తారు. ఆ సన్నాహకాల ఫలితం ఇప్పుడు మైదానంలో కనబడుతోంది. ఇంగ్లిస్ మాత్రమే స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ లేదు. అతను కొత్త బంతిని ఆడటానికి ఇష్టపడుతాడు. అతను మరిన్ని కొత్త బాల్స్ ఆడాలని భావించే నా కంటే ముందు బ్యాటింగ్ పంపించాం. ఈ ప్రయోగం ఫలించింది. అతను విధ్వంసకరమైన ఆటగాడని, మంచి ఇంటెట్‌తో ఆడగలిగే బిగ్ మ్యాచ్ ప్లేయర్ అని మాకు తెలుసు. గత కొన్నేళ్లుగా రికీ పాంటింగ్‌తో నాకు స్నేహం ఉంది. అతను నాకు చాలా స్వేచ్ఛను ఇస్తాడు. బయటి నుంచి వ్యూహాలు అమలు చేయాలని నేను రికీకి చెబుతాను. అతను చెప్పిన చిట్కాలను మైదానంలో అమలు చేస్తాను.’అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 184 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 57) హాఫ్ సెంచరీతో రాణించాడు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, మార్కో జాన్సెన్, విజయ్‌కుమార్ వైశాఖ్ రెండేసి వికెట్లు తీయగా.. హర్‌ప్రీత్ బ్రార్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం పంజాబ్ కింగ్స్ 18.3 ఓవర్లలో 3 వికెట్లకు 187 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ప్రియాన్ష్ ఆర్య(35 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62), జోష్ ఇంగ్లిస్(42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీలతో రాణించారు. మిచెల్ సాంట్నర్(2/41) రెండు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా ఓ వికెట్ పడగొట్టాడు.

# ఐపీఎల్‌లోకి తిరిగి రానున్న సురేష్ రైనా?



టీమిండియా మాజీ బ్యాటర్ సురేష్ రైనా చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ముఖ్యమైన పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ ప్రారంభమైనప్పటి సురేష్ రైనా ఈ జట్టు తరఫున ఆడాడు. ఇదిలా ఉండగా సురేష్ రైనా ఇప్పుడు రిటైర్ అయ్యాడు. కామెంట్రీ చేస్తూ బిజీగా ఉన్నాడు. ఆదివారం ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తాను మళ్లీ ఐపీఎల్‌లోకి తిరిగి రావడం గురించి కీలక విషయం చెప్పాడు. అయితే ఈ విషయం తనకు తెలియదని చెన్నై కోచ్ అన్నారు.సీఎస్కేకు ఐపీఎల్-2025లో అంత గొప్పగా రాణించలేదు. ఈ జట్టు ఈ సీజన్‌లో కేవలం నాలుగు మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచి ప్లేఆఫ్‌కు చేరుకోలేకపోయింది. ఐపీఎల్ పాయింట్ల పట్టికలో చెన్నై చివరి స్థానంలో నిలవడం ఇదే తొలిసారి. ఇప్పుడు వచ్చే సీజన్‌లో విజయవంతమైన పునరాగమనం చేయాలని సీఎస్కే చూస్తోంది.చెన్నై, గుజరాత్ మ్యాచ్ సందర్భంగా సురేష్ రైనా వచ్చే సీజన్‌లో చెన్నైకి తిరిగి రావచ్చని సూచించాడు. రైనా వచ్చే సీజన్‌లో చెన్నై జట్టుకు బ్యాటింగ్ కోచ్ గా రానున్నట్లు పేర్కొన్నాడు. అయితే చెన్నై స్పిన్ బౌలింగ్ కోచ్ ఎస్.శ్రీరామ్‌ను దీని గురించి అడిగినప్పుడు.. తనకు దీని గురించి ఏమీ తెలియదని అన్నాడు. “నాకు తెలియదు. అతను అలా చెప్పి ఉంటే మనం అతడినే అడగాలి” అని గుజరాత్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీరామ్ అన్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా మాజీ లెజెండ్ మైక్ హస్సీ చెన్నై బ్యాటింగ్ కోచ్‌గా ఉన్నాడు. మైక్ హస్సీ కూడా చాలా కాలం చెన్నై జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆటగాడిగా రిటైర్ అయిన తర్వాత కూడా మైక్ హస్సీ చెన్నైని వదిలి వెళ్లలేదు. బ్యాటింగ్ కోచ్‌గా తిరిగి వచ్చాడు. సురేష్ రైనా చెన్నైకి తిరిగి వస్తాడా లేదా అనేది వచ్చే సీజన్‌లోనే తెలుస్తుంది.అయితే వచ్చే సీజన్ వేలానికి ముందు చెన్నై చాలా మార్పులు చేయవచ్చు. ఈ సీజన్‌లో బాగా రాణించని, ఎటువంటి సామర్థ్యాన్ని చూపించని చాలా మంది ఆటగాళ్లను సీఎస్కే విడుదల చేయవచ్చు. అదే సమయంలో మెరుగైన భవిష్యత్తు కోసం ఆశలు పెట్టుకున్న కొంతమంది యువ ఆటగాళ్లను నిలుపుకునే ఛాన్స్ ఉంది. వీటిలో ఆయుష్ మాత్రే, ఉర్విల్ పటేల్, డెవాల్డ్ బ్రెవిస్ వంటి పేర్లు ఉంటాయి.

# కన్నప్ప హార్డ్ డిస్క్ చోరీ

## అందులోనే ప్రభాస్ యాక్షన్ సీన్లు



మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న 'కన్నప్ప' సినిమాకు సంబంధించి ఓ కీలక పరిణామం చోటు- చేసుకున్న విషయం తెలిసిందే. కన్నప్ప చిత్రానికి సంబంధించిన ముఖ్యమైన దృశ్యాలు, డేటా ఉన్న హార్డ్ డ్రైవ్ మాయం అయినట్లు- చిత్రబృందం తాజాగా వెల్లడించింది. దీనికి సంబంధించి ఇప్పటికే 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీపై నిర్మాణ సంస్థ నమ్మక ద్రోహం కేసు కూడా నమోదు చేసింది. సినిమా ఎగ్జిక్యూటివ్ నిర్మాత రెడ్డి విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలావుంటే మిస్ అయిన హార్డ్ డిస్క్‌కి సంబంధించి కీలక సమాచారం బయటపడింది. ఈ హార్డ్ డిస్క్‌లో సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ యాక్షన్ సీన్లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. దీనిపై చిత్రబృందం ఇప్పటివరకు ఎటు-వంటి అధికారిక ప్రకటన చేయలేదు. 'కన్నప్ప' సినిమాలో ప్రభాస్ దాదాపు 30 నిమిషాల పాటు- కనిపించనున్నారని మంచు విష్ణు ఇటీ-వల వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్ 'రుద్ర' అనే శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారని, ఆయన స్క్రీన్-టైమ్ సినిమా కథను మలుపు తిప్పే విధంగా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. ముఖ్యంగా, మోహన్ బాబు, ప్రభాస్ మధ్య వచ్చే సన్నివేశాలు అత్యద్భుతంగా ఉంటాయని విష్ణు పేర్కొన్నారు. ప్రభాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని అభిమానులు కూడా భారీ అంచనాలు పెట్టు-కున్నారు. ఈ నేపథ్యంలో హార్డ్ డిస్క్ మాయం కావడంతో చిత్ర యూనిట్ తీవ్ర ఆందోళనలో ఉంది. హార్డ్ డిస్క్ బ్యాకప్ పెట్టు-కున్న కూడా.. ఎవరైనా ఆన్‌లైన్‌లో లీక్ చేస్తే.. ఎలా అని చిత్రబృందం ఆందోళన పడుతుంది.

# షష్టిపూర్తి ఓ ఫ్యామిలీ డ్రామా

## దర్శకుడు పవన్ ప్రభ వెల్లడి


డా. రాజేంద్ర ప్రసాద్, నటి అర్చన ప్రధాన పాత్రల్లో రూపేశ్ హీరోగా, నిర్మాతగా మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై పవన్ ప్రభ తెరకెక్కించిన చిత్రం 'షష్టిపూర్తి'. ఈ మూవీలో ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రను పోషించారు. ఈ సినిమాను మే 30న విడుదల చేయబోతోన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు పవన్ ప్రభ మూవీ విశేషాలను మీడియాకు వివరించారు. షష్టిపూర్తి' గురించి చాలా చోట్ల తిరిగాను. ఇళయరాజా గారు కావాల్సిందే అని ముందు నుంచీ ఫిక్స్ అయ్యాను. ఇళయరాజా గారు ఎలా వస్తారు? అని చాలా మంది అంటుండేవారు. ఫ్యామిలీ డ్రామాకు ఎక్కువ క్యాస్టింగ్ కావాల్సి ఉంటుంది. ఇలాంటి చిత్రాలకు డేట్లు- అడ్జస్ట్ అవ్వాలి. షూటింగ్‌కి టైం పడుతుంది. కానీ నేను ఈ సినిమానే చేయాలని ఫిక్స్ అయ్యాను. అందుకే ఇన్నేళ్లు పట్టింది. మాది చాలా పెద్ద ఉమ్మడి కుటుంబం. నాకు అందరి ప్రేమ తెలుసు. తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ, పిన్నమ్మ, పెద్దమ్మ, మేనత్త ఇలా అందరి మధ్య పెరిగాను. కానీ ఇప్పుడు కొందరికి అమ్మానాన్నలు కూడా బరువు అవుతున్నారు. నడి రోడ్డు మీద వారిని వదిలేస్తున్నారు. అమ్మానాన్నల గొప్పదనాన్ని, ప్రేమ విలువను చెప్పాలనే ఉద్దేశంతోనే 'షష్టిపూర్తి'ని తీశాను. షష్టిపూర్తి' విషయంలో నేను ముందు నుంచీ చాలా క్లారిటీతో ఉన్నాను. రాజేంద్ర ప్రసాద్ గారు, అర్చన గారిని నేను మళ్లీ రెండో టేక్ అని అడగాలంటే ఎంత ధైర్యం కావాలి. ఎందుకు అని వారు ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పేలా, క్లారిటీ- ఇచ్చే స్థాయిలో నేను ప్రిపేర్ అవ్వాలి. అసలు వాళ్లు ఎలా చేయాలో చెప్పే స్థాయిలో నేను ఉండాలి. వాళ్లని యంగ్ లుక్‌లోకి తీసుకెళ్లి.. మళ్లీ ఓల్డ్ లుక్‌లోకి తీసుకు వచ్చాను. ఓ స్ట్రిక్ట్ మదర్ ఎలా ఉంటారో అలానే చూపించాను. ఓ జోవియల్ ఫాదర్ ఎలా ఉండాలో అలా రాజేంద్ర ప్రసాద్ గారిని చూపించాను.పాటల సిట్యువేషన్‌ను తీసేసి కథను చెప్పమని ఇళయరాజా గారు అన్నారు. ఎక్కడ పాట రావాలో నేను చెబుతాను అని ఆయనే చెప్పారు. ఇక ఫస్ట్ కంపోజిషన్ కోసం మళ్లీ వెళ్లాం. సిట్యువేషన్ చెప్పిన వెంటనే హార్మోనియం మీద పల్లవి ప్లే చేసి వినిపించారు. 'ఇది సరిపోతుందా? మీరు ఆశించినట్టుగా ఉందా? ఇంకా ఏమైనా -చేద్దామా?' అని ఇళయరాజా గారు అన్నారు. ప్రతీ పాటకు మాకు ఎన్నో ఆప్షన్స్ ఇచ్చారు. అన్ని పాటల్ని క్షణాల్లో కంపోజ్ చేసి ఇచ్చారు.



చైతన్య ప్రసాద్ , రెహమాన్ , కీరవాణి ఈ చిత్రానికి మంచి పాటలు రాశారు. రూపేశ్, ఆకాంక్ష ఇద్దరూ అద్భుతంగా నటించారు. రూపేశ్ కారెక్టర్‌లో చాలా షేడ్స్ ఉంటాయి. ఆకాంక్ష అచ్చమైన తెలుగమ్మాయి పాత్రలో కనిపిస్తారు. ఆమె పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఈ సినిమా తరువాత ఆమెకు మరింత మంచి భవిష్యత్తు ఉంటుంది. 'షష్టిపూర్తి' అనేది పూర్తిగా కల్పిత చిత్రమే. ఇందులో ఉండే పాత్రల్లా బయట బతకలేరు. రాజేంద్ర ప్రసాద్ గారు పోషించిన పాత్ర బయట కనిపించదు. ఇలాంటి కథను నమ్మి పెట్టుబడి పెట్టడం అంటే మామూలు విషయం కాదు. మనం కథను చెప్పేటప్పుడు.. మనం ఏం ఫీల్ అవుతామో.. అవతల ఉన్న నిర్మాత కూడా అదే ఫీల్ అయితే సినిమా ముందుకు వస్తుంది. ఇలాంటి చిత్రాల్ని డైరెక్ట్ చేయడం కంటే ప్రొడ్యూస్ చేయడం కష్టం. మంచి ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాగా మా 'షష్టిపూర్తి' రాబోతోంది. కొన్ని రోజుల పాటు- ఈ చిత్రం అందరినీ వెంటాడుతూ ఉంటుంది. నా చిత్రం పెరుగన్నం లాంటిది. సెన్సార్ వాళ్లు మా చిత్రానికి ఒక్క కట్ కూడా చెప్పలేదు.

# పుష్ప పాత్రను మిస్ చేసుకున్నా - నారా రోహిత్

నారా రోహిత్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామమూర్తి నాయుడు కుమారుడైన రోహిత్ సినిమాల మీద ఆసక్తితో ఎప్పుడో బాణం అనే సినిమాతో హీరోగా లాంచ్ అయ్యాడు. ఆ తర్వాత చేసిన సోలో ఇలాంటి సినిమా ఆయనకు మంచి హిట్ వచ్చింది. ఆ తర్వాత చేస్తున్న సినిమాలన్నీ వైవిధ్యంగా ఉన్నా ఎందుకో హిట్స్ అందుకోలేకపోయాడు. అయితే ఆయన తాజాగా భైరవం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాలో ఆయన మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నాడు. మే 30వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో నారా రోహిత్ మీడియాతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా అనేక విషయాలు పంచుకున్న ఆయన తాను పుష్ప లాంటి సినిమాను మిస్ చేసుకున్నట్లు- వెల్లడించాడు. తనను పుష్ప సినిమాలోని ఫహద్ ఫాజిల్ క్యారెక్టర్ కోసం ముందు అడిగారని, అయితే మాటలు జరుగుతున్న సమయంలోనే ఆ సినిమాను పాన్ ఇండియా సినిమాగా చేయాలని భావించి ఆ సమయంలో ఫహద్ ఫాజిల్‌ను సంప్రదించారని చెప్పుకొచ్చాడు. ఇక భైరవం సినిమా బాగా కుదిరిందని, తమిళంలో శశి కుమార్ చేసిన పాత్ర తాను ఇక్కడ పోషించానని చెప్పుకొచ్చాడు. కచ్చితంగా భైరవం హిట్ అవుతుందని నమ్మకం ఆయన వ్యక్తం చేశాడు. అలాగే తాను సుందరకాండ అనే సినిమాతో మరో నెల రోజుల్లో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు- వెల్లడించాడు.



# ఛాంబర్ ద్వారానే టిక్కెట్ల పెంపు అభ్యర్థనలు

## నా సినిమా అయినా సరే..వ్యక్తిగతంగా రావద్దు

## డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు

**అమరావతి,మే27(ఆర్ఎన్ఎ):** థియేటర్ల మూసివేత అంశంపై పెద్ద రగడ జరుగుతోంది. ఇప్పటికే ఈ అంశంపై పవన్ కల్యాణ్ సీరియస్ గా స్పందించారు. దానిపై ఇప్పటికే అల్లు అరవింద్, దిల్ రాజు కూడా తమకు సంబంధం లేదని క్లారిటీ- ఇచ్చుకున్నారు. పవన్ కల్యాణ్ కే మద్దతు పలికారు. ఈ క్రమంలోనే పవన్ కల్యాణ్ మరోసారి ఘాటు-గా స్పందించారు. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తాజాగా పవన్ కల్యాణ్ తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కీలక విషయాలను చర్చించారు. అనంతరం పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు, వ్యాఖ్యలు చేశారు. ఇక నుంచి సినిమా టికెట్ల ధరల పెంపుకోసం వ్యక్తిగతం రావొద్దని తేల్చి చెప్పారు. 'నా సినిమా టికెట్ ధరల పెంపుకోసం అయినా సరే ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలి. ఇక నుంచి ఎవరూ వ్యక్తిగతంగా రావొద్దు. అలా వస్తేనే సినిమా ఇండస్ట్రీలో ఐక్యత పెరుగుతుంది. హరిహర వీరమల్లు సినిమాకు అయినా సరే నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలి. మండలి ద్వారానే వచ్చి అర్జీ పెట్టి సంప్రదింపులు జరపాలి. అంతే గానీ తనమన అనే బేధాలు పాటించొద్దు. ఇక నుంచి ఫిల్మ్ ఇండస్ట్రీలో మనకు అందరూ సమానమే. నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర మండలి ద్వారా వస్తేనే అందరికీ సమాన న్యాయం జరుగుతుంది. ఇందులో ఎలాంటి తారతమ్యాలు లేవు. అందరూ మనకు సమానమే. ఇప్పటి వరకు ఎవరికి ఎలాంటి బేధాలు మేము చూపించలేదు. కాబట్టి ప్రభుత్వంతో అందరూ అలాగే బిహేవ్ చేస్తే బెటర్. టికెట్ల ధరల పెంపుపై కూడా పునరాలోచనలు చేస్తాం. ఎలా పడితే అలా పెంచకుండా ఒక నిర్దిష్ట స్థాయిలోనే ధరలు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తాం అని పవన్ కల్యాణ్ తెలిపారు.



# క్రూయిజ్ షిప్‌లో నవ్వుల సునామీ..

## 'హౌస్‌ఫుల్ 5' ట్రైలర్ వచ్చేసింది




బాలీవుడ్‌లో నవ్వుల జాతర సృష్టించిన 'హౌస్‌ఫుల్' ఫ్రాంచైజీ నుంచి తాజాగా మరో చిత్రం రాబోతుంది. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీ నాలుగు చిత్రాలు రాగా.. తాజాగా 5వ చిత్రం రాబోతుంది. అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితేష్ దేశ్‌ముఖ్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. తరుణ్ మన్సుఖానీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. నడియాడ్‌వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాడ్‌వాలా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూన్ 06న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.ఈ ట్రైలర్ చూస్తుంటే.. ఒక లగ్జరీ క్రూయిజ్ షిప్‌లో జరిగే మర్డర్ మిస్టరీ చుట్టూ ఈ సినిమా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఒక బిలియనీర్ హత్యకు గురవగా.. అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్, అభిషేక్ బచ్చన్ పాత్రలు నిందితులుగా ఉంటాయి. అయితే ఆ హత్య చేసింది ఎవరనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.ఈ చిత్రం బాలీవుడ్‌లో ఇటీవలి కాలంలో అతిపెద్ద తారాగణాలలో ఒకటిగా నిలిచింది. ఇందులో అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్, అభిషేక్ బచ్చన్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, సంజయ్ దత్, జాకీ ష్రాఫ్, ఫర్దీన్ ఖాన్, శ్రేయాస్ తల్పడే, నానా పటేకర్, డీనో మోరియా, నర్గీస్ ఫక్రి, సోనమ్ బజ్వా, చిత్రాంగద సింగ్, సౌందర్య శర్మ, చుంకీ పాండే, జానీ లివర్, నికితిన్ ధీర్, రంజీత్ తదితరులు నటించబోతున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685